నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 27-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:72 పేజీలు:6 వెల: రూ.1/-

అమిత్ షా పర్యటనవేళ సూర్యాపేటలో బీజేపీకి బిగ్ షాక్

-సీనియర్ బీజేపీ నాయకుడు నల్లగుంట్ల అయోధ్య బీఆర్ఎస్లో చేరిక

సూర్యాపేట అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటనవేళ సూర్యాపేటలో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది.సీనియర్ బీజేపీ నాయకుడు, ప్రముఖ న్యాయవాది నల్లగుంట్ల అయోధ్య ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 43వ వార్డులోని తన నివాసంలోపలువురితో కలిసి మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఆయన గులాబీ కండువా కప్పి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్లో చేరడం సొంత ఇంటికి వచ్చిన ఫీలింగ్ కలుగుతుందన్నారు.అభివృద్ధికి మద్దతు తెలుపడానికే బీఆర్ఎస్లో చేరానన్న అయోధ్య.. సూర్యాపేట అభివృద్ధి ముమ్మాటికీ జగదీష్ రెడ్డి ఘనతే అన్నారు. జగదీష్ రెడ్డి హ్యాట్రిక్ విజయంలో సమిధనవుతానని స్పష్టం చేశారు. జగదీష్ రెడ్డి గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. సూర్యాపేట మెట్రో నగరంగా రూపు దిద్దుకోవడం వెనుక జగదీష్ రెడ్డి ఎనలేని కృషి ఉందన్నారు. సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడుతున్న జగదీష్ రెడ్డికి పార్టీలకు అతీతంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

గాజాలో భూతల దాడులకు సన్నద్ధమైన ఇజ్రాయెల్

జెరూసలెం అక్టోబర్ 26 : : పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్‌ను తుదముట్టించేందుకు గాజాలో భూతల దాడులకు ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. గాజాపై భూతల దాడులకు సమయం ఆసన్నమైందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. అయితే గ్రౌండ్ ఆపరేషన్ ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలను ఆయన స్పష్టం చేయలేదు. నెతన్యాహు ప్రజలను ఉద్దేశించి టీవీలో మాట్లాడుతూ గాజాలో ఇజ్రాయల్ దళాలు ప్రవేశించడంపై ప్రభుత్వ ప్రత్యేక వార్ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.తాము గాజాపై భూతల దాడులకు ఏర్పాట్లు చేస్తున్నామని, అయితే గ్రౌండ్ ఆపరేషన్ ఎలా, ఎప్పుడు చేపడతామనే వివరాలు తానిప్పుడు వెల్లడించలేనని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ వేలాది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని ఇది ఆరంభం మాత్రమేనని అన్నారు.కాగా, ఇజ్రాయెల్ దళాలు, పాలస్తీనా సాయుధ మిలిటెంట్ గ్రూప్ హమాస్ మధ్య భీకర పోరు ఇప్పట్లో సమసిపోయేలా లేదు. ఇరు పక్షాల మధ్య యుద్ధం బుధవారం 18వరోజుకు చేరింది.గాజా స్ట్రిప్‌లో భూతల దాడులకు ఇజ్రాయెల్ సంసిద్ధమవుతుండగా వైమానిక దాడులు భీకరంగా సాగుతున్నాయి. హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ భద్రతా దళాలు (ఐడీఎఫ్) రాకెట్ దాడులతో విరుచుకుపడుతున్నాయి.ఇక అలెప్పో అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేపట్టిందని సిరియన్ స్టేట్ టీవీ వెల్లడించింది. అలెప్పో అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా మధ్యధరా సముద్రం దిశగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు తెగబడిందని సిరియన్ సైనిక వర్గాలు తెలిపాయి. ఈ దాడిలో ఎయిర్‌పోర్ట్ రన్‌వే ధ్వంసమైందని సిరియా మీడియా తెలిపింది.

అలా మాట్లాడటంలో రేవంత్ రెడ్డిని మించిన వారు లేరు.. : హరీశ్ రావు

సంగారెడ్డి, అక్టోబర్ 26: (నేటినిజం ప్రతినిధి):కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు . జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఈ నెల 30న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. వాళ్ల నాన్న చనిపోతే అంత్యక్రియలు చేశాక స్నానం చేయడానికి కరెంట్ లేదని అసెంబ్లీలో చెప్పారు.

ఆనాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. ఇటలీ బొమ్మ అన్నాడు. నోటికి ఏదోస్తే అదే తిట్టిండు. ఇప్పుడు సోనియాగాంధీ దేవత అంటున్నాడు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టే రకం రేవంత్ రెడ్డి. నోటికి మొక్కాలన్నారు. రాహుల్ గాంధీ వచ్చి నేను బీజేపీతో పోరాడుతా బీజేపీపై పోరాడే డీఎన్ఏ నాది అన్నారు. మరి రేవంత్ రెడ్డి డీఎన్ఏ ఏదో రాహుల్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి డీఎన్ఏలు మ్యాచ్ కావట్లేదు. మేం ఎవ్వరికీ బీ టీం కాదు.

మేం తెలంగాణ ప్రజల టీం. బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికి ఒకటి కాదన్నారు. నీళ్లు, నూనె ఎప్పుడైనా కలుస్తాయా? ఇది కూడా అంతేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌కి పనితనం తప్పా పగతనం లేదని, కేసీఆర్ తలుచుకుంటే రేవంత్ రెడ్డిని ఓటుకు నోటు కేసులో జైల్లో వేసేవారన్నారు. పక్క రాష్ట్రాల్లో చూస్తున్నాం. వాళ్లు గెలవగానే విళ్లను జైలుకు పంపిస్తారు. విళ్లు గెలవగానే వాళ్లని జైలుకి పంపిస్తారు. అలాంటి పరిస్థితి తెలంగాణలో లేదన్నారు.

వైరా సీటు శ్రీమన్నారాయణకె ....!

- పదవి విరమణ చేసి ప్రజాసేవలో అంగోత్ శ్రీమన్నారాయణ
- అదిష్ఠానం మొగ్గు ఆయనకే
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన అంగోత్ శ్రీమన్నారాయణకు అధిష్ఠానం అవకాశం కల్పించబోతుందా
- వర్గాలకు అతీతంగా ఉన్న శ్రీమన్నారాయణకె వైరా నియోజకవర్గ ప్రజలు మొగ్గు చూపుతున్నారా
- రాష్ట్రస్థాయిలో ఉన్న అన్ని కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల మద్దతు శ్రీమన్నారాయణకె
- హాట్ టాపిక్ గా మారిన వైరా
- పొత్తులు లేకుంటే శ్రీమన్నారాయణకె వైరా సీటు

ఖమ్మం, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): వైరా రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయా ..! ఇది నిజమేనా..! ఇప్పటి వరకు విజయబాయి అని కొందరు .., రాందాస్ నాయక్ అని మరి కొందరు..కాదు కాదు బాలాజీ నాయక్ అని ఇలా ఎన్నో పేర్లు వినిపించగా..అకస్మాత్తుగా ఓ కొత్తపేరు తెరమీదికి వచ్చింది...ఆ పేరు మరెవరిదో కాదు.. 'శ్రీమన్నారాయణ'. అసలు ఎవరీ శ్రీమన్నారాయణ..! ఎందుకు అతనికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు కెటాయిస్తుంది. ఆంగోత్ శ్రీమన్నారాయణ అలియాస్ శివాజీ కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా పని చేసిన వ్యక్తి. 2009, 2014లో కాంగ్రెస్ నుంచి టిక్కెట్టు ఆశించాడు. కానీ సీటు దక్కలేదు.

అయినా పార్టీని అంటిపెట్టుకుని నేటి వరకు నియమ నిబద్ధతగల నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు. అదే విధేయత నేడు అతనిని అధిష్ఠానం గుర్తించేలా చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటి అనేకమంది పేర్లు వినిపించినప్పటికీ శ్రీమన్నారాయణే వైరా బరిలో నిలిచేందుకు..,అధికార పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను ఎదుర్కోవడంలో సరైనోడు అని భావించినట్లు సమాచారం.

ఈ అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు శ్రీమన్నారాయణ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే నియోజక వర్గంలోని పలువురు సీనియర్ నాయకులతో చర్చలు కూడా జరిపినట్లు సమాచారం. కొత్తగా పార్టీలోకి వచ్చేవారు తిరిగి పార్టీలు మారే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అదిష్ఠానం కూడా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వాళ్లకే టిక్కెట్లు కేటాయిస్తున్నట్లు సమాచారం. వైరాలో మదన్ లాల్ ని ఎదుర్కోవాలంటే అది ఒక్క శ్రీమన్నారాయణకే సాధ్యమవుతుందని పలువురు సీనియర్ నాయకులు కూడా అదిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ నిరజ నేత్రునిదయతో
భారుణోపేక్షణ నిజ దక్షతగలదో
భారత పదాతి దళమును
నిరాటనయుడి కొంతెచెద నిశ్చలమతనై !!

-రాధశ్రీ

(అక్టోబర్ 27 భారతపదాతి దళ దినం..) సెల్:9494481210

వలసల వనపర్తిని.. వరిపంటల వనపర్తిని చేసిన మొనగాడు ఎవరు?-కేసీఆర్



వనపర్తి, అక్టోబర్ 26: వలసల వనపర్తిని వరిపంటల వనపర్తిని చేసిన మొనగాడు ఎవరు?.. ఇవాళ లేనిపోని ఉల్టాపల్టా మాట్లేడే చిల్లగాళ్లు ఎవరు? వరిపంటల వనపర్తి చేసినోడు కావాలా? ఎవరు కావాలో తేల్చాల్సింది మీరు.. న్యాయం చెప్పాల్సింది మీరేనని సీఎం కేసీఆర్ అన్నారు. వనపర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. 'ఒక్కటే మాట ఆలోచన చేయాలని వనపర్తి బిడ్డలు వలసల వనపర్తిని వరిపంటల వనపర్తిని చేసిన మొనగాడు ఎవడు? ఇవాళ లేనిపోని ఉల్టాపల్టా మాట్లేడే చిల్లగాళ్లు ఎవరు? వరిపంటల వనపర్తి చేసినోడు కావాలా? ఎవరు కావాలో తేల్చాల్సింది మీరు.. న్యాయం చెప్పాల్సింది మీరు. నిరంజన్‌రెడ్డి ఇంతకు ముందే మనవి చేశారు. ఆయన మంత్రి అయినా కూడా ఎంత బాధపడుతడో.. చిన్నమందడి.. పెద్ద మందడి.. తండాలు.. చిన్న తండాల పేర్లు తీసుకొని ఇక్కడ లిఫ్ట్ కావాలి.. ఆడ లిఫ్ట్ కావాలి అని అడుగుతడు' అన్నారు.

'నేను యాష్టపడ్డ సందర్భంలో కూడా.. ఇద్దరిపై జోకులున్నయ్ రాష్ట్రంలో.. హరీశ్‌రావుపై ఒకటి.. మరొకటి నిరంజన్‌రెడ్డిపై ఉన్నది. నిరంజన్‌రెడ్డికి 'ఎక్కడన్న తట్టెడు పెండ కనిపిస్తే తీసుకపోయి పొలంలో వేసుకుంటడు' అనే పేరుంది. తాను చిన్నప్పటి నుంచి పెరిగిన ప్రదేశం కాబట్టి.. తెలుసు కాబట్టి.. తన ఆత్మతోని కలగలిసిపోయిన ఏరియా కాబట్టి ప్రతి నీళ్ల చుక్కకోసం పని చేస్తున్నారు. డీ-8 కాలువ కోసం వందసార్లతో నాతో వాదించి చేసిన సందర్భం.

కల్వకుర్తి నుంచి చాలదు. పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి, ఏదుల నుంచి కూడా బ్రహ్మాండంగా నీళ్లు వచ్చేలా కాలువలు తీర్చిదిద్ది రియర్వాయర్ చేయించిందే నిరంజన్ రెడ్డి కాదా? అని మనవి చేస్తున్నా. ఇవాళ మాట్లాడే పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించింది. ఏదులకుపోయి మందిని ఏపరేపారు. గాలిలో కట్టలేం కదా రిజర్వాయర్లు ? ఎవరో కొందరికి నష్టం జరుగుతుంది. వారికి కడుపునిండా చేసేది చేస్తాం. కానీ, ప్రాజెక్టు కానివ్వకుండా కాళ్లల్లో కట్టులు పెట్టి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ఏవిధంగా ఆపే ప్రయత్నం చేశారో మీ అందరికీ తెలుసు'నన్నారు.

ఒక్కడన్నా మెడికల్ కాలేజీ జిల్లాకు తీసుకువచ్చారా?

'ఈ మధ్యలోనే పాలమూరును స్విచ్చాన్ చేసుకున్నాం. బ్రహ్మాండంగా ఒక్క పంపు పోస్తేనే కల్వకుర్తి కెనాల్ అంతా నీళ్లుపోతున్నయ్. అలాంటి తొమ్మిది పంపులు వస్తయ్. శ్రీశైలం డ్యామ్ నుంచి కృష్ణా నీటిని ఉద్దండాపూర్ వరకు ఐదు రిజర్వాయర్లతో బ్రహ్మాండంగా పాలమూరు జిల్లాకు కరువు అనేది మళ్లీ మర్రి చూడకుండా.. ఎవడన్న గంజి కేంద్రాలు పెడుతాంటే.. గుంజికొట్టే పరిస్థితుల్లో పాలమూరు తయారుకావాలని కాంక్షతో పని చేశాం. అక్కడ శ్రీనివాస్‌గౌడ్, ఇక్కడ నిరంజన్‌రెడ్డి బ్రహ్మాండమైన మంత్రులు వాళ్ల ఏరియా కోసం, జిల్లా కోసం పరితపించి అనేక కార్యక్రమాలు చేపట్టారు.

అనేక అభివృద్ధి చేశారు. ఇవాళ అడ్డంపొడువు మాట్లాడే కాంగ్రెస్.. అనేళ్లు రాజ్యం చేస్తే.. నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ కన్నా దొడ్డుగా.. ఎత్తుగా ఉన్నోళ్లు చాలామంత్రులు పాలమూరులో ఉన్నారు. ఒక్కడన్నా మెడికల్ కాలేజీ జిల్లాకు తీసుకువచ్చారా? పాత మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు తీసుకువచ్చిన ఘనులు మా నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ కాదా? ఇది చరిత్ర కాదా అని మనవి చేస్తున్నా. తెచ్చింది కాకుండా మళ్లీ నాకు పశువైద్య కళాశాల కావాలని నిరంజన్‌రెడ్డి అంటున్నడు. వాస్తం ఇది చాలా సంస్కారం ఉన్నటువంటి.. కల్చలర్ ఆడియన్స్ ఉన్నటువంటి గొప్ప పట్టణం వనపర్తి' అని తెలిపారు.

పసిపిల్లాడిలా వెంటపడ్డడు..

'ఆయన కృషితో ఆయన కన్న కలనెరవేరి బ్రహ్మాండంగా పనులు జరిగాయ్. నేను కాలేజీ కలెక్టరేట్ ఇనాగ్రేషన్‌కు వస్తే.. నన్ను స్వయంగా తీసుకెళ్లి.. దక్షిణభాగమంతా బైపాస్ రోడ్డు కావాలని.. పసిపిల్లాడిలా నా వెంబడిపడి.. దానికి సాంక్షన్ చేయించారు. అంతేకాదు మళ్లీ ఇవాళ ఉత్తరభాగం రావాలంటున్నారు. నిరంజన్‌రెడ్డి ఉద్యమ వ్యవస్థాపక నాయకుడు. ఆయన ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అంతకన్నా పెద్దవాడిని చేసే బాధ్యత నాది అని నేను మీకు మాటిచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం కేబినెట్ మంత్రిగా దర్జాగా ఐదేళ్లు మీ సేవలో పునీతమైన వ్యక్తి నిరంజన్‌రెడ్డి కాదా? చాలా మంది వస్తరు.. చాలా మాట్లాడుతరు.. అడ్డంపొడువు మాట్లాడుతరు. ఇవాళ రైతాంగం, ముస్లింలు, దళిత సోదరులు ఒకటే ఆలోచన చేయాలి. ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకొని వారికి ఏ పని చేయకుండా.. వారిని పేదవాళ్లను చేసింది కాంగ్రెస్ కాదా? అంటూ ప్రశ్నించారు' సీఎం కేసీఆర్.

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం.. మాస్ షూటింగ్‌లో 22 మంది మృతి



వాషింగ్టన్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం సృష్టించాయి. మైనే రాష్ట్రంలోని లెవిస్టన్‌లో దుండగులు జరిపిన మాస్ షూటింగ్‌లో 22 మంది మరణించారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన వారికోసం గాలిస్తున్నామని చెప్పారు. ఆండ్రోస్కోగ్గిన్ కౌంటీ షెరీఫ్ పోలీస్ కార్యాలయం వారి ఫేస్ బుక్ పేజీలో అనుమానితుడి ఫొటోలను విడుదల చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, అన్ని వ్యాపార సంస్థలను మూసివేయాలని సూచించారు. ప్రజలు ఇండ్లలోనే ఉండాలని కోరారు.

చిక్‌బళ్లాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. 12 మంది ఏపి వాసుల మృతి

చిక్‌బళ్లాపూర్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం చిక్‌బళ్లాపూర్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి ఆగిఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందినవారిగా గుర్తించారు. గోరంట్ల నుంచి కర్ణాటకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండను బంగారు కొండగా మార్చారు : ప్రభుత్వ విప్ బాల్క సుమన్

నిజామాబాద్, అక్టోబర్ 26:బాల్కొండ నియోజకవర్గాన్ని మంత్రి ప్రశాంత్ రెడ్డి బంగారు కొండగా మార్చారని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కొనియాడారు. మారుమూల ప్రాంతాలకు సైతం డబుల్ రోడ్లు వేసిన ఘనత ప్రశాంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఇంత మంచి మనసున్న నాయకుడు దొరకడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.

బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం తాళ్ళరాంపూర్ గ్రామంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ..తనకు 31 గ్రామాలతో ఉన్న మండలాన్ని చేయడానికి నాలుగేండ్లు పట్టిందని కానీ, ప్రశాంత్ రెడ్డి ఏడు గ్రామాలతో ఏర్గట్ల మండలాన్ని ఏర్పాటు చేసి, ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి పక్షాల డిపాజిట్లు గల్లంతే అని 70 నుంచి 80వేల మెజారిటీతో ప్రశాంత్ రెడ్డి హ్యాట్రిక్ గెలుపు ఖాయమ య్యిందని, కార్యకర్తలు కొంచెం గట్టిగా కష్ట పడితే లక్ష మెజారిటీ తథ్యమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ప్రతి గడపకు వెళ్లి ఓటు అడగాలని కార్యకర్తలకు సూచించారు.

మంత్రి వేముల మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులే నా బలం..బలగం అని అన్నారు.

కార్యకర్తలే తనకు ఎల్లప్పుడూ వెన్నంటి నిలిచారన్నారు. ఎవరు అడగకున్నా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి, గ్రామాలకు డబుల్ రోడ్లు వేశానని తెలిపారు. గ్రౌండ్ లెవల్ బాగుందని, మెజారిటీ కోసమే తాపత్రయమని, ప్రతిపక్ష పార్టిల్లో ఉన్నా కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన వారిని సైతం ఓట్లు అడిగి వేయించే ప్రయత్నం చేయాలని సూచించారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త ఒక కేసీఆర్, ఒక ప్రశాంత్ రెడ్డి కావాలన్నారు. రైతు బంధు,దళిత బంధు ఆపాలని ఈసీకి లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక వైఖరికి నిరసనగా విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

రైతుబంధును అడ్డుకునేలా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలి - మంత్రి సత్యవతి

మహబూబాబాద్, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): సాగు, తాగు, సంక్షేమ రంగాలను సమానంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది. పాత పథకాలను కొనసాగిస్తూనే కొత్తగా కీలక పథకాలను కేసీఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశామని గిరజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లాలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో బహిరంగ సభ ప్రాంగణం, హెలిపాడ్ ఏర్పాట్లను మంత్రి పరిశీలించి మాట్లాడారు.

పదేళ్లకు ముందు మానుకోట ఇప్పటి మానుకోట వ్యత్యాసం మన అనుభవంలో ఉంది. తండాలను గ్రామపంచాయతీలుగా చేశాం. 6 శాతం ఉన్న రిజ్వేషన్లను 10 శాతానికి పెంచామన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రేవంత్ రెడ్డి రైతులకు 3 గంటల కరెంటు కావాలన్న కాంగ్రెస్ కావాలో..24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రైతుబంధును అడ్డుకునేలా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్‌ను బొందపెట్టాలి.

కర్ణాటక తరహాలో ఇక్కడ అరాచక పాలన చేసేందుకు కాంగ్రెస్ తెలంగాణలో అబద్ధాలు చెబుతుందని మండిపడ్డారు. పథకాల లబ్దిదారులంతా బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలి. సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించి, మహబూబాబాద్ ఎమ్మెల్యేగా శంకర్ నాయక్‌ను మూడోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలత్ కవిత, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్, మహబూబ్ పాషా, మర్రి రంగారావు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతుల జోలికి వస్తే ఖబడ్దార్.. కాంగ్రెస్‌ను హెచ్చరించిన మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 26 : తెలంగాణ రైతులకు రైతుబంధు సకాలంలో దక్కొద్దని కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోంది అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రతి వానాకాలం, యాసంగి ముందు రైతుబంధు ఇచ్చాం. ఆసరా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం వంటి పథకాలను ఆపమని చెప్పేలా ఉన్నారు కాంగ్రెస్ నాయకులు. ఇంతకంటే బాగా చేస్తామని చెప్పాలి. కానీ రైతుల వద్దకు వస్తే ఖబడ్దార్.. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నా. రైతులు మీ డిపాజిట్లు గల్లంతు చేస్తారని హెచ్చరిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నిన్న ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కలిసి యాసంగి రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత వ్యతిరేకత ఉందనేది ఈ ఫిర్యాదుతో తెలుస్తుంది. రైతుబంధు కొత్త పథకం కానే కాదు. గత ఆరు సంవత్సరాలుగా నడుస్తోంది. ఇప్పటి వరకు 11 సార్లు 11 విడతలుగా రూ. 75 వేల కోట్లు నేరుగా రైతులకు బదిలీ చేశాం. నాకు తెలిసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున నగదు బదిలీ చేయలేదు. పథకాల సృష్టికర్త కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

గత ప్రభుత్వాలు నీటి తీరువా, కరెంట్ బిల్లులు, రైతు చేత పన్నులు కుట్టించుకున్నాయని హరీశ్‌రావు తెలిపారు. కానీ రైతులకు తిగిరి డబ్బులిచ్చిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్. ఈ దేశానికి దశ దిశ చూపించారు కేసీఆర్. రైతుబంధును కేంద్రం కాపీకొట్టి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అని తెచ్చింది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ తరహాలో అమలు చేస్తున్నాయి. ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి ఒక విషయం అర్థమైపోయింది. రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని. తలకిందులు తప్పసులు చేసినా కాంగ్రెస్ పార్టీకి పెన్షన్ దారులు ఓటు వేయరు. 69 లక్షల మంది రైతులకు నగదు బదిలీ కింద రైతుబంధు పథకం అమలవుతుంది. ఈ 69 లక్షల మంది రైతులు బీఆర్ఎస్‌కు ఓటేస్తారని, కక్షపూరితంగా, కుట్రతో కాంగ్రెస్ వ్యవహరిస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు.

ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చి మాట తప్పేటోళ్లం కాదు మేం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు కాందు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతుబంధును కేసీఆర్ ప్రారంభించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. 2017-18 లో రైతుబంధు ప్రారంభించి 11 సార్లు రైతుబంధు ఇచ్చాం. 12వ విడతో రైతుబంధు ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఎలా ఇస్తుందని హరీశ్‌రావు ప్రశ్నించారు.

కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం..

కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. వారి హయాంలో రైతులకు కరెంట్ సరిగా ఇవ్వలేదు. 2009 ఎన్నికల మేనిఫెస్టోలో పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి 3 గంటలు కూడా ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి.. మా నాన్న చనిపోతే బాయి కాడ స్నానం చేద్దామంటే కరెంట్ రాలేదు.. చూసి చూసి నెత్తిమీద నీళు చల్లుకోని పోయిన అని అసెంబ్లీ సాక్షిగా చెప్పాడు. ఈ రోజు మాట మారుస్తాడు. ఆనాడు బలిదేవత.. ఇప్పుడే దేవత అంటున్నాడు అని రేవంత్‌పై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

నిన్న కర్ణాటక నుంచి రైతులు వచ్చి కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు.. మమ్మల్ని ఆగం చేసింది అని సరిహద్దుల్లో ఉన్న నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారని మరీశ్‌రావు గుర్తు చేశారు. ఆనాడు బీజేపీ ప్రభుత్వంలో 8 గంటల కరెంట్ వస్తుందని చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 3 గంటల కరెంట

ప్రపంచంలోనే అత్యుత్తమ ఇన్‌ఫాంట్రీ మనది..!

(27 అక్టోబర్ 'భారత పదాతిదళాల దినోత్సవం' సందర్భంగా)

ఇండో చైనా, ఇండో పాక్ సరిహద్దుల్లో అనునిత్యం అలజడులు, చొరబాట్లు సర్వసాధారణం అయ్యాయి. చైనా ప్రభుత్వం భారత భుభాగంలోకి చొచ్చుకొని రావడంతో గతంలో రెండు దేశాల సైనికుల మధ్య జరిగిన ప్రత్యక్ష భయంకర పోరులో ఇరుపక్షాలు ప్రాణాలను కోల్పోవడం చూశాం. ఇలాంటి దేశ సరిహద్దుల రక్షణలో ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటూ ఆర్మీ దళాలు అద్వితీయ సేవలను అందిస్తూనే ఉన్నాయి, భవిష్యత్తులో కూడా ఉంటాయి. మన భారత అత్యున్నత శిక్షణ పొందిన "భారత పదాతి దళాలు" లేదా "ఇండియన్ ఇన్‌ఫాంట్రీ" దేశం ఎదుర్కొనే ఏ పోరులోనైనా ముందుండి యుద్ధం/పోరాటం చేయడానికి సర్వవేళల సిద్ధంగా ఉంటాయి. స్వతంత్ర భారతదేశంలో అంతర్భాగమైన జమ్ము కాశ్మీర్‌లోకి చొరబడి (ఆపరేషన్ గుల్మార్గ్ పేరుతో) ఆక్రమించడానికి ప్రయత్నించిన లష్కర్ వేర్పాటువాదులతో కలిసిన పాకిస్థానీ బలగాలను తిప్పికొట్టడానికి 27 అక్టోబర్ 1947 రోజున ఢిల్లీ నుండి బయలుదేరిన మన 'ప్రథమ సిక్ ఇన్‌ఫాంట్రీ (పదాతిదళాల) బటాలియన్' జవానులు జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లో అడుగిడి, అక్రమ చొరబాటుదారులను నిలువరించి కాశ్మీర్ లోయను విజయవంతంగా కాపాడగలిగింది. వీరి ధైర్యసాహసాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 27 అక్టోబర్‌న మన సైన్యం "భారత పదాతిదళాల దినోత్సవం" ఘనంగా నిర్వహిఒమచడం ఆనవాయితీగా మారింది.

క్వీన్ ఆఫ్ బ్యాటిల్:

దేశ సరిహద్దుల్లో దుర్మార్గపు ఆలోచనలు కలిగిన శత్రు దేశాలకు తమ సత్తా చాటుతూ బలమైన హెచ్చరికలు పంపిస్తున్న ఇన్‌ఫాంట్రీ సైనికుల వీరత్వ ప్రదర్శనల అపురూప ఘట్టానికి గుర్తుగా ప్రతియేటా 27 అక్టోబర్ రోజున 'భారత పదాతిదళాల దినోత్సవం (ఇండియన్ ఇన్‌ఫాంట్రీ డే)' దేశభక్తి భావనలతో పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత ధైర్యసాహసాలు గల భారత పదాతిదళ తలసేన సేవలను కొనియాడుతూ, దేశరక్షణ యజ్ఞంలో ప్రాణాలర్పించిన వీరజవానులకు ప్రతి భారతీయుడు శ్రద్ధాంజలి గటించడం సాంప్రదాయంగా వస్తున్నది. దేశం ఎదుర్కొన్న ప్రతి సరిహద్దు వివాదంలో భారత పదాతిదళాల అంకితభావం, త్యాగశీలత, ధైర్యసాహసాలు, నిస్వార్థ దేశభక్తి, దేశం పట్ల నిబద్ధతలు నిరుపమానమే కాదు అత్యంత ప్రశంసనీయం కూడా. భారత ఆర్మీలోని అతి పెద్ద పదాతిదళ విభాగాన్ని 'క్వీన్ ఆఫ్ బ్యాటిల్ (యుద్ధ రాణి)'గా పిలుస్తారు. ఇన్‌ఫాంట్రీ సైనికులు యుద్ధ క్షేత్రంలో ముందు నడుస్తూ శత్రువులతో ప్రత్యక్షంగా పోరాడుతారు. ఈ వీరులు మిలటరీ వాహనాలను, మౌంట్లను ఇతర ఆయుధాలను వినియోగిస్తారు. ఇండియన్ ఆర్మీలో అతి ఎక్కువ ఆయుధాలను పదాతిదళాలు మాత్రమే వాడతాయి.

సర్వీస్ బిఫోర్ సెల్ఫ్:

01 ఏప్రిల్ 1895న ప్రారంభించబడిన ఇండియన్ ఆర్మీలో ప్రస్తుతం 1, 237, 117 సైనిక బలగాలు, 960,000 రిజర్వ్ సిబ్బందితో ప్రపంచంలోనే బలమైన తలసేనగా రూపొందింది. 'సర్వీస్ బిఫోర్ సెల్ఫ్' నినాదంతో దేశ రక్షణ, సరిహద్దు కాపలా, జాతీయ అంతర్గత భద్రత, ఏకత, విపత్తులో పౌరసేవల కల్పన లాంటి విధులను గత 128 ఏండ్లుగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నది. పాకిస్థాన్‌తో నాలుగు, చైనాతో ఒక యుద్ధాన్ని ఎదుర్కొన్న భారత పదాతిదళాల వీరత్వం మనకు గర్వకారణంగా నిలిచింది. వీటితో పాటుగా ఆపరేషన్ విజయ్, ఆపరేషన్ మేఘదూత్, ఆపరేషన్ కాక్టస్, ఆపరేషన్ బ్రాస్‌టాక్స్, విదేశాల్లో ఐరాస పీస్‌కీపింగ్ మిషన్స్ లాంటి అనేక పరీక్షా సమయాల్లో మన ఇన్‌ఫాంట్రీ ముందుండి దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఏడు కమాండ్లుగా విభజించబడిన ఇండియన్ ఆర్మీలో ప్రత్యక్ష పోరాట విభాగాలుగా ఇన్‌ఫాంట్రి, మెఖనైజ్డ్ ఇన్‌ఫాంట్రి, సాయుధ దళాలు (ఆర్మర్డ్ కోర్)లు వస్తాయి. వీరికి తోడ్పాటు అందించేందుకు 4 సపోర్ట్, 10 సర్వీస్ విభాగాలు ఉన్నాయి. త్రివిధ దళాల్లో 80 శాతం సైనిక బలగాలు ఇండియన్ ఆర్మీలోనే ఉన్నాయి. ప్రపంచంలోనే నాలుగవ అతి పెద్ద ఆర్మీగా (యూయస్, రష్యా, చైనాల తరువాత)) ఇండియన్ ఆర్మీకి పేరుంది.

భారత పదాతిదళాలు అత్యంత శక్తివంతం:

భారత పదాతిదళాలలో గోర్క రైఫిల్స్, గ్రెనడీర్స్, గార్డ్స్, బీహార్, పారాచూట్, పంజాబ్, మద్రాస్, మరాఠా, గార్వాల్ రైఫిల్స్, రాజ్‌పుతానా, ఝాట్, సిక్, డోగ్రా, సిక్ లైట్ ఇన్‌ఫాంట్రీ, కుమావున్, జమ్ముకశ్మీర్, అస్సాం, మహర్, నాగా, లఢక్ స్కౌట్స్, అరుణాచల్, రాష్ట్రీయ రైఫిల్స్, మెఖనైజ్డ్ లాంటి పలు రెజిమెంట్లు దేశ సరిహద్దులలో అవిశ్రాంత సేవలను అందిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యుత్తమ శక్తివంతమైన సేనలు ఉన్న దేశాలలో అమెరికా, రష్యా, చైనా, ఇండియా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, యూకెలు వస్తాయి. భారత పదాతిదళాలలో అతి శక్తివంతమైన, ప్రమాదకర ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్లుగా పారాచూట్, రాజ్‌పూత్, బీహార్, గోర్క, కుమావున్‌లు పలు సందర్భాలలో నిరూపించుకున్నాయి. యుద్ధక్షేత్రంలో గెలుపు ఓటమిలను నిర్ణయించేది పదాతిదళాల క్రయాశీలతేయని గుర్తుంచుకోవాలి. యుద్ధభూమిలో ముందడుగు లేదా వెనకడుగు వేయాల్సింది ఇన్‌ఫాంట్రీ బలగాలు మాత్రమే. భారత పదాతిదళాలకు ఆధునిక యుద్ధ సామాగ్రి, కఠోర శిక్షణ, అధునాతన ఆయుధాలను అందించుటతో ప్రపంచంలోనే అత్యుత్తమ ఇన్‌ఫాంట్రీగా పేరు తెచ్చుకోగలిగింది.

భారత పదాతిదళాలు అందిస్తున్న సేవను గుర్తుచేసుకుంటూ, దేశరక్షణలో అమరత్వం పొందిన వీర జవానులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, అమరవీరుల కుటుంబాలకు చేయూతను, ధైర్యాన్ని ఇవ్వవలసిన కనీస బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని మరువరాదు. సైనికుల త్యాగాలే మనం అనుభవించే స్వేచ్ఛ, శాంతి అని మరువద్దు. దేశ సర్వతోముఖాభివృద్ధిలో కర్షకులు, సైనికులు ముందుంటారు. అందుకే జై జవాన్, జై కిసాన్, జై హింద్ అనే నినాదాలు నిత్యం వాడవాడలా ప్రతిధ్వనిస్తున్నాయి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

చెక్ రిపబ్లిక్‌లోని నాడ్ లాబెమ్ పట్టణంలో నోట్ల వర్షం

న్యూ ఢిల్లీ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);చెక్ రిపబ్లిక్ లోని నాడ్ లాబెమ్ పట్టణంలో నోట్ల వర్షం కురిసింది. చెక్ ఇన్‌ఫ్లుయెన్సర్, టీవీ హోస్ట్ కమిల్ బార్టోషేక్ హెలికాప్టర్ ద్వారా మిలియన్ డాలర్ల సొమ్మును ప్రజలపై కుమ్మరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.కమిల్ ముందుగా ఓ పోటీ నిర్వహించి అందులో గెలిచిన వారికి భారీగా సొమ్మును బహుమతిగా అందించాల నుకున్నాడు. అయితే, అతడు పెట్టిన పోటీలో ఎవరూ గెలవలేకపోయారు. దీంతో ఏం చేయాలా అని ఆలోచించాడు. ఇందుకోసం ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించాడు. పోటీదారులందరికీ ఆ డబ్బును పంచాలని నిర్ణయించాడు. ఈ క్రమంలో ఆదివారం ఆరుగంటలకు ఆ డబ్బును పంచుతానని పోటీదారులకు మెయిల్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆ సమయానికి రావాల్సిందిగా ఓ ప్రదేశాన్ని మెయిల్‌ద్వారా సమాచారం ఇచ్చాడు.ఇక అనుకున్న సమయానికి నిర్దేశించిన ప్రాంతానికి ఓ కంటైనర్‌లో ఒక మిలియన్ డాలర్లను నింపుకొని వెళ్లాడు. హెలికాప్టర్ ద్వారా లాబెమ్ పట్టణానికి సమీపంలోని ప్రదేశంలో ఆ డబ్బును జారవిడిచాడు. అతడు జారవిడిచిన మొత్తం డబ్బు విలువ భారతీయ కరెన్సీ ప్రకారం సుమారుగా రూ.8 కోట్లకు పైమాటే. ఇక ఆ డబ్బుకోసం అక్కడున్న వారు పోటీపడి మీరీ దాన్ని పోగు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను కమిల్.. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

పాతాల్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం.. రెండు కోచ్‌లు పూర్తిగా దగ్ధం

-పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు

లక్నోఅక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పాతాల్‌కోట్ ఎక్స్ ప్రెస్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు కోచ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ నుంచి మధ్యప్రదేశ్‌లోని సోనీకి వెళ్లే పాతాల్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. ఆగ్రా-ధోల్పూర్ మధ్య భదాయి రైల్వే స్టేషన్ సమీపంలో జనరల్ కోచ్‌లో మంటలు రాజుకున్నాయి. ఈ మంటలు ఇతర కోచ్‌లకు వ్యాపించాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు భయాందోళన చెందారు.కాగా, మంటలు, పొగలు గమనించిన లోకోపైలట్లు ఆ రైలును నిలిపివేశారు. కాలుతున్న కోచ్‌లను వేరు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు గాయపడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు రైలు కోచ్‌లు మంటల్లో కాలుతున్న వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

బీజేపీని వీడనున్న మహిళా నేతలు?

హైదరాబాద్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే ఆయా రాజకీయ పార్టీల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ తామే నని గొప్పలు చెప్పుకున్న బిజెపికి ఊహించని విధంగా వరుస షాక్ లతో తో కుదేలు అవుతుంది. ముఖ్యంగా తెలంగాణలో బిజెపి పార్టీ కి ఊపును తెచ్చిన బండి సంజయ్ ని పార్టీ అధ్యక్షపదవి నుండి తప్పించడం మూలంగా ఎన్నికల సమయంలో బీజేపీ గ్రాఫ్ దారుణంగా పడిపోతుందని రాజకీయపరిశీలకులు బావిస్తున్నారు. అంతే కాకుండా ప్రస్తుత పార్టీ అధ్యక్షుని వైఖరి మూలంగా కుడా పలువురు పార్టీ సీనియర్ నేతలు ఇప్పటికే పార్టీని వీడగా కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో బిజెపిలో చేరిన పలువురు నాయకులు తీవ్ర అసంతృఎ తో, మళ్లీ సొంత గూటికి చేరుకుంటున్న తీరు బిజెపిని ఆందోళనకు గురిచేస్తుంది. అసలే ప్రజా క్షేత్రంలో బీజేపీకి తగ్గిన పట్టు, ఆపై నేతల తీరు వెరసి బీజేపీ ఊహించని చావు దెబ్బ తింటుంది. బిజెపికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ షాకిచ్చారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాటలో బిజెపిలో అసంతృప్తితో ఉన్న కొందరు మహిళా నేతలు కూడా వెళ్లనున్నారన్నచర్చ సాగుతుంది. ఇప్పటికే గద్వాలలో బీజేపీ తరఫున పోటీ చేసేందుకు డికే అరుణ విముఖతతో ఉన్నట్లు ఆమె అనుచరులు తెలుపుతున్నారు. గద్వాలలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువగా ఉండడంతో, బిజెపి నుంచి పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువ ఉన్నాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన మరో నాయకురాలు విజయశాంతి సైతం పార్టీ తీరుపై తీవ్ర విముఖత తో ఉన్నారు. పార్టీలో తనకు గుర్తింపునివ్వడం లేదని తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ త్వరలో కాంగ్రెస్ లోకి చేరేందుకు సిద్ధమవుతున్నట్లు వారి సన్నిహిత వర్గాలు చెప్తున్నాయి. ఏది ఏమైనా ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్న క్రమంలో బిజెపికి నేతలు వరుస షాక్ లు ఇవ్వడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది.

జాపాన్ - ఇండియా సెమికండక్టర్ సప్లయ్ చైన్ పార్ట్ నర్షిప్ అంశంలో భారతదేశానికి మరియు జాపాన్‌కు మధ్య సహకారానికి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:జాపాన్-ఇండియా సెమికండక్టర్ సప్లయ్ చైన్ పార్ట్ నర్ శిప్ అంశం లో భారతదేశ గణతంత్రాని కి చెందిన ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ ఫర్మేశన్ టెక్నాలజి మంత్రిత్వ శాఖ కు మరియు జాపాన్ కు చెందిన ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం మరియు పరిశ్రమ మంత్రిత్వ శాఖ కు మధ్య 2023వ సంవత్సరం జులై లో సంతకాలైన సహకారం సంబంధి జ్ఞాపన పత్రం (ఎంబిసి) యొక్క వివరాల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దృష్టి కి తీసుకు రావడమైంది.

పరిశ్రమలు మరియు డిజిటల్ సాంకేతికతల లో పురోగతి కై సెమి కండక్టర్ లు పోషించే పాత్ర కు ఉన్న ప్రాముఖ్యాన్ని గుర్తిస్తూ, సెమికండక్టర్ సప్లయ్ చైన్ ను వృద్ధి చెందింప చేసే విషయం లో భారతదేశాని కి మరియు జాపాన్ కు మధ్య సహకారాన్ని బలప రచాలనేది ఎంబిసి ఉద్దేశ్యం గా ఉంది.ఈ ఎంబిసి ఇరు పక్షాలు సంతకాలు చేసిన రోజు నుండి అమలై, అయిదు సంవత్సరాల పాటు వర్తింపు లో ఉంటుంది.ప్రతికూల స్థితి లో సైతం కార్యకలాపాలను సమర్థం గా జరిపేటట్లు గా సెమి కండక్టర్ సప్లయ్ చైన్ ను తీర్చిదిద్దేందుకు పరస్పర పూరక సామర్థ్యాల ను మరియు అవకాశాల ను వినియోగించుకోవడం కోసం జి2జి మరియు బి2బి ల పరం గా ఉభయ పక్షాలు ఒకదాని తో మరొకటి సహకరించుకోనున్నాయి.

సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐటి) రంగం లో ఉపాధి అవకాశాల కై మెరుగైన సహకారాన్ని అందించాలనేది ఈ ఎంబిసి యొక్క ఉద్దేశ్యం గా ఉంది.

ఎలక్ట్రానిక్స్ తయారీ లో అనుకూల స్థితి ని కల్పించడం కోసం ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ ఫర్ మేశన్ టెక్నాలజి మంత్రిత్వ శాఖ (ఎమ్ఇఐటివై) చురుకు గా పనిచేస్తోంది. భారతదేశం లో ఒక బలమైన మరియు దీర్ఘకాలం పాటు మనుగడ లో ఉండేటటువంటి సెమికండక్టర్ ఎండ్ డిస్ ప్లే ఇకో సిస్టమ్ ను అభివృద్ధి పరచడానికి పూచీపడడం కోసమని ప్రోగ్రామ్ ఫార్ డెవలప్ మెంట్ ఆఫ్ సెమికండక్టర్ ఎండ్ డిస్ ప్లే మేన్యుఫేక్చరింగ్ ఇకో సిస్టమ్ ను ప్రవేశ పెట్టడమైంది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ఏమిటి అంటే అది సెమికండక్టర్ ఫాబ్స్, డిస్ ప్లే ఫాబ్స్, ఫాబ్స్ ఫార్ కాంపౌండ్ సెమికండక్టర్/ సిలికాన్ ఫొటోనిక్స్/ సెన్సర్ స్/ డిస్ క్రీట్ సెమికండక్టర్ ఎండ్ సెమికండక్టర్ అసెంబ్లి, టెస్టింగ్, మార్కింగ్ ఎండ్ ప్యాకేజింగ్ (ఎటిఎమ్ పి) /అవుట్ సోర్స్ డ్ సెమికండక్టర్ అసెంబ్లి ఎండ్ టెస్ట్ (ఒఎస్ఎటి) సదుపాయాల ను ఏర్పాటు చేయడాని కి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేయడం. దీని అదనం గా, దేశం లో సెమికండక్టర్ ఎండ్ డిస్ ప్లే మేమాన్యుఫేక్చరింగ్ ఇకోస్టమ్ ను అభివృద్ధి పరచడం కోసం తగిన వ్యూహాల ను అమలు చేయడాని కి గాను డిజిటల్ ఇండియా కార్పొరేశన్ (డిఐసి) లో భాగం గా ఇండియా సెమికండక్టర్ మిశన్ (ఐఎస్ఎమ్) ను స్థాపించడమైంది.

సమాచార సాంకేతికత రంగం లో అగ్రగామి రంగాలలో మరియు కొత్త గా ఉనికి లోకి వస్తున్న రంగాల లో అంతర్జాతీయ సహకారాన్ని ద్వైపాక్షిక ఫ్రేమ్ వర్క్ మరియు ప్రాంతీయ ఫ్రేమ్ వర్క్ లను ఆసరా గా తీసుకోవాలని ఎమ్ఇఐటివై ని ఆదేశించడం జరిగింది. ఈ ఉద్దేశ్యంతో . ఎమ్ఇఐటివై ద్వైపాక్షిక సహకారాన్ని, ఇంకా సమాచారం ఆదాన ప్రదానాన్ని మరియు సప్లయ్ చైన్ లో ఆటుపోటులను తట్టుకొనే స్వభావాన్ని పెంపుచేయడం కోసం వివిధ దేశాల కు చెందిన సరిసాటి సంస్థల తో /ఏజెన్సీల తో ఎంఒయు లను/ఎంబిసి లను/ ఒప్పందాల ను కుదుర్చుకొంది. భారతదేశాన్ని ఒక విశ్వసనీయమైన భాగస్వామి గా ఎదగాలన్నది దీని వెనుక లక్ష్యం గా ఉంది. ఈ ఎంఒయు మాధ్యం అనేది భారతదేశ కంపెనీలకు మరియు జాపాన్ కంపెనీల కు మధ్య పరస్పర లాభదాయకమైన సెమికండక్టర్ సంబంధి వ్యాపార అవకాశాల ను మరియు భాగస్వామ్యాల ను ముందుకు తీసుకు పోయే దిశ లో మరొక ముందడుగు గా ఉంటుంది.

రెండు దేశాల మధ్య నెలకొన్న అనుబంధాన్ని దృష్టి లో పెట్టుకొని, 2018 వ సంవత్సరం అక్టోబరు లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాపాన్ ను సందర్శించిన సందర్భం లో ఇప్పటికే సహకారం కొనసాగుతున్న రంగాల ను మరింత గా ప్రోత్సహిస్తూనే "డిజిటల్ ఐసిటి టెక్నాలజీస్" పైన కూడాను శ్రద్ధ ను తీసుకొంటూ ఎన్ డటి/ఐసిటి ల పరం గా సహకారాని కి సంబంధించిన సరికొత్త కార్యక్రమాల ను చేపట్టడానికని "ఇండియా-జాపాన్ డిజిటల్ పార్ట్ నర్ శిప్ (ఐజెడిపి) ని ప్రారంభించడం జరిగింది. ఇప్పటికే అమలవుతున్న ఐజెడిపి మరియు ఇండియా-జాపాన్ ఇండస్ట్రియల్ కంపిటిటివ్ నెస్ పార్ట్ నర్ శిప్ (ఐజెఐసిపి) లను దన్ను గా తీసుకొని, దానికి తోడు ప్రస్తుత జాపాన్-ఇండియా సెమికండక్టర్ సప్లయ్ చైన్ పార్ట్ నర్ శిప్ సంబంధి ఎంబిసి సైతం ఎలక్ట్రానిక్స్ ఇకోసిస్టమ్ రంగం లో సహకారాన్ని మరింత విస్తృతం గాను, గాఢం గాను మలచనుంది. పరిశ్రమలు మరియు డిజిటల్ సాంకేతికతలు పురోగమించడం లో సెమికండక్టర్ లు పోషించే ప్రాముఖ్యాన్ని గుర్తిస్తూ, ఈ ఎంబిసి సెమికండక్టర్ సప్లయ్ చైన్ లో ఎటువంటి ఆటుపోటులనైనా సరే ఎదుర్కొనే స్థోమత ను అందించనుంది.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ లో చాలా మంది చేరుతున్నారని, తన సోదరుడు రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక విషయం తనతో మాట్లాడలేదని.. అధిష్టానంతో మాట్లాడారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తన సోదరుడే కాదని.. చాలా మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని, కర్ణాటక లో హామీ ఇచ్చిన పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. సెకండ్ లిస్ట్ ఈరోజు పూర్తవుతుందని, రేపు విడుదల అవుతుందని చెప్పారు. 6 స్థానాల్లో మాత్రమే ఇబ్బందులు ఉన్నాయని, అక్కడ ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారని ఆయన అన్నారు.సీఈసీ ఫైనల్ అయ్యేవరకు బయట మాట్లాడకూడదని, గతంలోనే కాళేశ్వరం పై విచారణ జరపాలని ప్రధానికి లేఖ రాసామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వామపక్షాలకు నాలుగు సీట్లు అంటే తక్కువ కాదని, మిర్యాలగూడలో కూడా అడిగారని, అక్కడ ఓటు ఎంత వరకు ట్రాన్స్‌ఫర్ అవుతుందనేది చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 70 నుంచి 80 సీట్లు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పొత్తులపై బుధవారం సాయంత్రం క్లారిటీ వస్తుందన్నారు. రాహుల్ గాంధీ పేరు చెప్పే అర్హత కేటీఆర్ కు లేదని, రాహుల్ గాంధీ కుటుంబానికి ఇల్లు కూడా లేదని, ఇప్పుడు మీ ఆస్తులెంత కేటీఆర్ అంటూ ప్రశ్నించారు. అధిష్టానం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ చేస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం విచారణ

- రంగంలోకి దిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు

హైదరాబాద్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం విచారణ నిర్వహించింది. క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన కోసం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు రంగంలోకి దిగారు. గత రెండు రోజులుగా రాష్ట్రంలో కేంద్ర అధికారుల బృందం పర్యటిస్తోంది. మేడిగడ్డలో కుంగిన పిల్లర్స్ ను నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు పరిశీలించారు. మరికాసేపట్లో హైదరాబాద్ జల సౌధాలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులతో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు కీలక సమావేశం నిర్వహించనున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో భేటీ జరగనుంది. జలసౌధలో రాష్ట్ర ఇరిగేషన్ అధికారులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు, కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులతో చర్చ నిర్వహించనున్నారు. సాంకేతిక వివరాలను కేంద్ర బృందం అడిగి తెలుసుకోనుంది. భేటీ తరువాత కేంద్రానికి తమ నివేదికను కేంద్ర బృందం సమర్పించనుంది.

మెదడులో రక్తసరఫరా జరగడంలో అంతరాయంతో బ్రెయిన్ స్ట్రోక్

-ఈ ఒక్క జబ్బు తోనే ఏటా కోటి మంది ప్రజల మరణాలు

హైదరాబాద్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇన్నాళ్ళు పెద్దమొత్తంలో మానవ మరణాలకు యుద్ధాలు, ప్రకృతి విపత్తులు కారణం అయ్యేవి. దేశాల మధ్య యుద్ధాలు, వరదలు, సునామీలు, భూకంపాలు మొదలైనవాటివల్ల ప్రాణనష్టం ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ఎక్కువశాతం మంది కేవలం అనారోగ్యం కారణంగా మరణిస్తున్నారు. ఇప్పుడు వైద్యశాస్త్ర పరిశోధకులు మరొక షాకింగ్ విషయం బయటపెట్టారు. కేవలం ఒకే ఒక్క జబ్బు కారణంగా ప్రపంచంలో ఏడాదికి కోటిమంది మరణిస్తారని చెబుతున్నారు. అంతేకాదు 2050సంవత్సరానికి జరిగేదేంటో వారే వివరించారు. ప్రపంచాన్ని కలవపెడుతున్న ఈ విషయం .మెదడులో కొంతభాగానికి రక్తసరఫరా జరగడంలో అంతరాయం ఏర్పడటం లేదా రక్తసరఫరా తగ్గడం వల్ల మెదడు కణజాలానికి ఆక్సిజన్ సరఫరా కూడా లోపిస్తుంది. ఇలాంటి పరిస్థితులలో బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. నడవడం, మాట్లాడటం, ఇతరులు చెప్పేవిషయాలు అర్థం చేసుకోవడంలో ఇబ్బంది కలగడం, ముఖం, చేయి, కాలు మొదలైన ప్రాంతాలలో పక్షవాతం, తిమ్మిరి మొదలైనవి స్ట్రోక్ వల్ల సంభవిస్తాయి. 2050 నాటికి స్ట్రోక్ కారణంగా 86నుండి 91శాతం మరణాలు పెరుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. 1990 నుండి 2020 వరకు మధ్యకాలాన్ని పరిశీలిస్తే స్ట్రోక్ రోగుల సంఖ్య 70 శాతం పెరిగింది.

70ఏళ్లకంటే తక్కువ వయసున్నవారిలో స్ట్రోక్ కేసులు 20 శాతం పెరిగాయి. 1.25 కోట్ల స్ట్రోక్ కేసులు కొత్తగా గుర్తించారు. 10కోట్లమందికి పైగా ప్రజలు స్ట్రోక్ సమస్యతో జీవిస్తున్నారు. ఇది ఇన్నాళ్లు వృద్ధులలో సంభవించే సమస్యగా ఉండేది. కానీ ఇప్పుడు చిన్నవయసువారిలో కూడా స్ట్రోక్ వస్తుండటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది.

స్ట్రోక్ రావడానికి కారణాలు.

అధికరక్తపోటు స్ట్రోక్ కు ప్రధాన కారణం అవుతుంది. అధికరక్తపోటు కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టడం, రక్తస్రావం వంటి సమస్యలు ఏర్పడతాయి. మెదడు గుండె నాళాలమీద ప్రభావం చూపుతుంది. దీనికారణంగా మెదడులో రక్తం గడ్డకట్టడం, రక్తసరఫరాలో అడ్డంకి ఏర్పడటం జరుగుతుంది. అలాగే గుండె కొట్టుకునే తీరు సరిగా లేకున్నా స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది మెదడుకు వెళ్ళే రక్తనాళాల అడ్డంకికి దారి తీస్తుంది.అధికబరువు ఉన్నవారు కూడా స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదాలు ఎక్కువ. శారీరక శ్రమ లేని జీవనశైలి అధికబరువుకు తద్వారా స్ట్రోక్ కు దారితీస్తుంది. వారంలో 4-5 రోజులు, రోజూ నిమిషాల శారీరక శ్రమతో పాటు సాధారణ 30-40 వ్యాయామాలు చెయ్యాలి. మధుమేహం అదుపులో లేకపోతే బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం, పరిసరాలు అధిక కాలుష్యం కూడా స్ట్రోక్ కు కారణమవుతాయి.

స్ట్రోక్ రాకూడదంటే..

తక్కువ ఉప్పు కలిగిన ఆహారం తీసుకోవాలి, ఫాస్ట్ ఫుడ్స్, బేకింగ్ ఫుడ్స్ మానేయాలి. బరువు నియంత్రణలో ఉంచుకోవాలి. ప్రతిరోజూ వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి ఫాలో అవ్వాలి.

పిఎం స్వనిధి పథకం పరివర్తిత ప్రభావాన్ని ఆమోదించిన పిఎం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:పిఎం స్వనిధి పథకం పరివర్తిత ప్రభావంపై స్పష్టమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఎస్ బిఐ

ఉత్తరాఖండ్‌లోని జమ్రానీ డ్యామ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్‌ను చేర్చడానికి ఆమోదం తెలిపిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఏ), ఉత్తరాఖండ్‌లోని జమ్రానీ డ్యామ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్‌ను ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన-వేగవంతమైన నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం (పిఎంకె ఎస్‌వై-ఏఐబిపి) కింద జలవనరుల శాఖ కింద ఆధ్వర్యంలోని నది అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవ నం పథకంలో చేర్చడానికి ఆమోదం తెలిపింది.

మార్చి, 2028 నాటికి రూ.2,584.10 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఉత్తరాఖండ్‌కు రూ.1,557.18 కోట్ల కేంద్ర మద్దతును అందించేందుకు సిసిఈఏ ఆమోదించింది.

ఈ ప్రాజెక్ట్ ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లాలో రామ్ గంగా నదికి ఉపనది అయిన గోలా నదికి అడ్డంగా జమ్రానీ గ్రామం దగ్గర ఒక ఆనకట్టను నిర్మించాలని భావిస్తుంది. 1981లో పూర్తయిన దాని 40.5 కి.మీ పొడవు కాలువ వ్యవస్థ మరియు 244 కి.మీ పొడవు గల కాలువ వ్యవస్థ ద్వారా ప్రస్తుత గోల బ్యారేజీకి ఈ ఆనకట్ట అందించబడుతుంది.

ఈ ప్రాజెక్ట్ ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలు మరియు ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ బరేలీ జిల్లాల్లో 57,065 హెక్టార్లకు (ఉత్తరాఖండ్‌లో 9,458 హెక్టార్లు మరియు ఉత్తరప్రదేశ్‌లో 47,607 హెక్టార్లు) అదనపు నీటిపారుదలని అందిస్తోంది. రెండు కొత్త ఫీడర్ కాలువల నిర్మాణంతో పాటు ఇప్పటికే ఉన్న 207 కి.మీ కాల్వలను పునరుద్ధరించడంతోపాటు 278 కి.మీ పక్కా ఫీల్డ్ ఛానల్స్ కూడా ప్రాజెక్ట్ కింద చేపడుతోంది. వీటితో పాటు ప్రాజెక్ట్ 14 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తిని అలాగే హల్ద్వానీ మరియు సమీప ప్రాంతాలకు 42.70 మిలియన్ క్యూబిక్ మీటర్ (ఎంసిఎం) త్రాగునీటిని అందించడంతోపాటు 10.65 లక్షల జనాభాకు పైగా ప్రయోజనం కలిగిస్తుంది.

ప్రాజెక్ట్ యొక్క నీటిపారుదల ప్రయోజనాలలో గణనీయమైన భాగం పొరుగు రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు ప్రవహిస్తుంది మరియు 2017లో సంతకం చేసిన అవగాహన ఒప్పందం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఖర్చు/ప్రయోజనాల భాగస్వామ్యం జరగాలి. అయితే తాగునీరు మరియు విద్యుత్ ప్రయోజనాలు పూర్తిగా ఉత్తరాఖండ్‌కు అందుబాటులో ఉంటాయి.

ప్రధాన్ మంత్రి కృషి సించాయీ యోజన (పిఎంకెఎస్‌వై) 2015-16 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఇది పొలంలో నీటి భౌతిక ప్రాప్యతను మెరుగుపరచడం మరియు హామీ ఇవ్వబడిన నీటిపారుదల కింద సాగు యోగ్యమైన ప్రాంతాన్ని విస్తరించడం, వ్యవసాయ నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన నీటి సంరక్షణ పద్ధతులను పరిచయం చేయడం వంటి లక్ష్యంతో ప్రారంభించబడింది. భారత ప్రభుత్వం రూ.93,068.56 కోట్ల (కేంద్ర సహాయం రూ. 37,454 కోట్లు) మొత్తం వ్యయంతో 2021-26లో పిఎంకెఎస్‌వై అమలును ఆమోదించింది. పిఎంకెఎస్‌వై యొక్క యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (ఏఐబిపి) భాగం ప్రధాన మరియు మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా నీటిపారుదల సామర్థ్యాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. పిఎంకెఎస్‌వై-ఏఐబిపి కింద ఇప్పటివరకు 53 ప్రాజెక్టులు పూర్తయ్యాయి మరియు 25.14 లక్షల హెక్టార్లకు అదనపు నీటిపారుదల వ్యవస్థ సృష్టించబడింది. 2021-22 నుండి పిఎంకెఎస్‌వై 2.0 యొక్క ఏఐబిపి భాగం తర్వాత ఆరు ప్రాజెక్ట్‌లు చేర్చబడ్డాయి. జమ్రానీ డ్యామ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ జాబితాలో చేర్చబడిన ఏడవ ప్రాజెక్ట్.

ఎన్ఇసిఇఆర్టి ప్యానల్ కమిటీ ప్రతిపాదనలపై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి ఆగ్రం

న్యూఢిల్లీ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల పాఠ్య పుస్తకాల్లో 'ఇండియా' అనే పదాన్ని 'భారత్'గా మార్చాలంటూ 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ కు సంబంధించిన ప్యానల్ కమిటీ చేసిన ప్రతిపాదనలపై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ, శివసేన, డీఎంకే తదితర పార్టీ నేతలు బీజేపీ సర్కారు తీరుపై విరుచుకుపడ్డారు. శివసేన (ఉబ వర్గం) ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. ఇదో రాజకీయ నిర్ణయం అన్నారు. ఇండియా కూటమి ఏర్పాటైనప్పటి నుంచే బీజేపీ నేతలు దాన్ని ద్వేషించడం మొదలుపెట్టారని విమర్శించారు. ప్రభుత్వ విధానాలన్ని ఇండియా పేరుతో నడుస్తున్నప్పుడు ఇండియా అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో భారత్ అనే పదాన్ని చేర్చడానికి.. బీజేపీ సర్కారు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాల్సిన అవసరం లేదా..? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. వాళ్లు చాలా మార్పులు చేస్తున్నారని, పాఠ్య పుస్తకాల ద్వారా, పాఠ్యాంశాల ద్వారా, ఇలా ప్రతి అవకాశాన్ని వాడుకుని ఇండియా చరిత్రను రూపు మాపుతుండటం మీరు చూస్తున్నారని బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇండియా, భారత్ రెండూ సమాన పదాలేనని, అలాంటప్పుడు ఇండియా అనే పదాన్ని తొలగించడం దేనికో అర్థం కావడం లేదని అన్నారు.

డీఎంకే నేత ఇళంగోవన్ మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు తమ కూటమికి ఇండియా అని పేరు పెట్టుకున్నందుకే కేంద్ర సర్కారు అంతటా ఆ పదాన్ని తొలగిస్తోందని ఆరోపించారు. ఇదొక చౌకబారు, అన వసర నిర్ణయమని వ్యాఖ్యానించారు.

కొత్తపేటలో జెమినీ టీవీ సీరియల్ నటులు బతుకమ్మ సంబరాలు

హైదరాబాద్ అక్టోబర్ 26 (); ;దసరా, బతుకమ్మ పండుగ సంబరాల్లో తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్, జెమినీ టీవీ, సీరియల్ నటులు... తమ అభిమాన ప్రేక్షకులతో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాలలో దుర్గా పూజా మండపాల వద్ద బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, బహుమతులను అందిస్తూ , సమిష్టి స్ఫూర్తిని చాటుతూ కళాకారులు తమ అభిమానులతో ఆనందోత్సాహాలతో గడిపారు.తమ కొత్తపేట్ లో తమ అభిమానులతో సంతోషంగా గడపటం తో పాటుగా చిరస్మరణీయ క్షణాలను సృష్టించారు.ప్రకాశవంతంగా వెలిగిపోతున్న దుర్గా పూజా మండపాల వద్ద బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, బహుమతులను అందిస్తూ , సమిష్టి స్ఫూర్తిని చాటుతూ కళాకారులు తమ అభిమానులతో ఆనందోత్సాహాలతో గడిపారు.తమ వీక్షకులతో దృఢమైన బంధాన్ని పెంపొందించుకోవడానికి మరియు ప్రతి పండుగను సంతోషకరమైన అనుభూతిగా మార్చడానికి జెమినీ టీవీ కట్టుబడి ఉంది. దసరా, బతుకమ్మ వేడుకల సందర్భంగా తమ కళాకారులను ప్రేక్షకులకు మరింత చేరువ చేసేందుకు ఛానెల్ చేస్తున్న ప్రయత్నం ఐక్యత మరియు వేడుకల యొక్క సంతోషకరమైన క్షణాలను ఆనందం గా గడిపారు.

ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న సదాశివపేట బీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి, అక్టోబర్ 26(నేటినిజం ప్రతినిధి): మాజీ మున్సిపల్ చైర్మన్ పట్నం విజయలక్ష్మి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరిని జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో స్వేచ్ఛగా సేవ చేయొచ్చు, అన్ని తిరిగి కాంగ్రెస్ పార్టీ లోకి రావడం సంతోషం అన్నారు. సుభాష్ మంచి ఆర్గనైజర్ అని, అందరిని కలుపుకొని పని చేస్తాడు అన్నారు. పార్టీ వీరి సేవలను ఉపయోగించుకుంటుంది, అలాగే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. విజయలక్ష్మి మరియు సుభాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి సేవ చేసుకోడానికి అవకాశం ఇవ్వాలని జగ్గారెడ్డిని కోరడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జగ్గారెడ్డి గెలుపుకు మరియు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ ప్రెసిడెంట్ రాంరెడ్డి, సదాశివపేట్ మండల ప్రెసిడెంట్ సిద్దన్న, టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కంది కృష్ణ, సంగమేశ్వర్, మగ్దుం పటేల్, చిరు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇకపై పుస్తకాల్లో ఇండియా అనే పేరు వాడవద్దు

-హిందూ ధర్మం సాధించిన విజయాలు హైలెట్ చేయాలి..

-నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సంచలన నిర్ణయం

న్యూ ఢిల్లీ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్సం చలన నిర్ణయం తీసుకుంది. ఇకపై పుస్తకాల్లో ఇండియా అనే పేరు వాడవద్దని ప్యానెల్ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇండియా స్థానంలో భారత్ అనే పేరు మాత్రమే వాడాలని మార్గదర్శకాలు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం.. ఇండియా అంటే భారత్ యూనియన్ అని నిర్వచించింది. ఎన్సీఈఆర్టీ ప్యానెల్ చేసిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించడంతో ఇకపై పుస్తకాల్లో ఇండియా అనే పేరు మాయం కానుంది. ప్యానెల్ సభ్యుల్లో ఒకరైన ఇస్సాక్ మాట్లాడుతూ.. కొత్త పుస్తకాల్లో పేర్లు మార్చాలని గతంలోనే ప్రతిపాదన ఉండిందని.. ఇప్పుడు ఆమోదం తెలపడంతో ప్రతిపాదన అమల్లోకి రానున్నట్లు చెప్పారు.అయితే ప్రతిపక్ష కూటమికి ఇండియా అనే పేరు పెట్టినప్పటి నుంచి దేశంలోని చాలా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇండియా అనే పేరు వాడట్లేదు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముజీ 20 విందు ఆహ్వాన పత్రికలో కూడా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పేరుకు బదులు భారత రాష్ట్రపతి అని ఉండటంతో వివాదానికి దారి తీసింది. సెప్టెంబర్ లో ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో జరిగిన జీ 20 లీడర్స్ సమ్మిట్ లో ప్రధాని మోదీ ప్రసంగిస్తున్నప్పుడు టేబుల్ పై భారత్ నేమ్ ప్లేట్ ని ప్రదర్శించారు. ఇలా చాలా ప్రాంతాల్లో పేరు మార్పు ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్న కాంగ్రెస్, తమ కూటమిని చూసి మోదీ భయపడుతున్నారని ఎద్దేవా చేసింది. తాజాగా ఎన్సీఈఆర్టీ పుస్తకాల్లో సైతం పేర్లు మార్చడంపై ఇండియా కూటమినేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హిందూ ధర్మం సాధించిన విజయాలు హైలెట్ చేయాలి..

ఇండియా పదాన్ని తొలగించడమే కాకుండా.. హిందూ ధర్మం సాధించిన విజయాలు హైలెట్ చేయాలని సిఫారసు చేయడం మరింత వివాదానికి దారి తీసింది. పుస్తకాల్లో ఓల్డ్ హిస్టరీకి బదులు.. క్లాసికల్ చరిత్ర ప్రవేశపెట్టాలని కమిటీ సిఫారుసు చేసింది. బ్రిటిష్ వారి మరకల్ని శాశ్వతంగా దూరం చేయడానికే పేర్లు మారుస్తున్నట్లు ఇస్సాక్ తెలిపారు. అన్ని పాఠ్యాంశాల్లో భారతీయ నాలెడ్జ్ సిస్టమ్ ప్రవేశపెట్టాలని కూడా కమిటీ సిఫారుసు చేసింది. అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష ఇండియా కూటములకు తాజా ఘటన మరో రాజకీయ అస్త్రం అయింది.

ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణం.. రక్తమార్పిడి ద్వారా 14 మంది చిన్నారులకు హెచ్ఐవీ

-డబుల్ ఇంజిన్ సర్కార్ లో అనారోగ్యాలు కూడా డబుల్ :మల్లికార్జున ఖర్గే

లఖ్‌నవూ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణం జరిగింది. రక్తమార్పిడి ద్వారా 14 మంది చిన్నారులకు హెచ్ఐవీ హెపటైటిస్ సోకడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కాన్‌పుర ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో నడుస్తున్న లాలా లజపతిరాయ్ ఆసుపత్రిలో 14 మంది పిల్లలకు రక్త మార్పిడి చేశారు.

అనంతరం వారు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. రక్త పరీక్షలు చేయగా హెచ్ఐవీ పాజిటీవ్, హెపటైటిస్ బి, సి సోకినట్లు తేలింది.ఈ ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించా రు.

ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తం గా సంచలనం సృష్టించగా.. డబుల్ ఇంజిన్ సర్కార్ లో అనారోగ్యాలు కూడా డబుల్ అవుతున్నాయని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ప్రభుత్వ తప్పునకు పిల్లలు శిక్ష అనుభవిస్తున్నారని అన్నారు.“డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అనారోగ్యాలను రెట్టింపు చేస్తోంది. తలసేమియాతో బాధపడుతున్న 14 మంది పిల్లలకు హెచ్ఐవీ సోకిన రక్తాన్ని అందించారు. పిల్లలు చేయని తప్పునకు శిక్ష అనుభవిస్తున్నారు.బీజేపీప్రభుత్వానికి ఇది సిగ్గు చేటు”అని ఖర్గే ఎక్స్(ట్వీ)లో పోస్ట్ చేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా ప్రధాని మోదీ 10 హామీలు ఇవ్వడంపై ఖర్గే మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని డబుల్ ఇంజిన్ సర్కార్ ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడి తప్పనిసరి. హాస్పిటల్ లో 180 మంది తలసేమియా రోగులుండగా.. 14 మందికి హెచ్ఐవీ సోకింది. బాధిత పిల్లలు 6 నుంచి 16 సంవత్సరాల వయస్సు కలిగిన వారే. 7 మందికి హెపటైటిస్ బి, అయిదుగురికి హెపటైటిస్ సి, ఇద్దరికి హెచ్ఐవీ పాజిటివ్ అని తేలింది. బాధితులు కాన్‌పుర్, దేహత్, ఫరూఖాబాద్, ఔరైయా, ఇటావా, కన్నౌజ్ ప్రాంతాలకు చెందినవారు. సమాచారం తెలుసుకున్న వైద్యాధికారులు వ్యాధులు ఎలా సోకాయే కనుక్కునే పనిలో పడ్డారు. బాధితుల కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు నిరసనలు చేస్తున్నారు.

ఆదర్శ కిరణం దసరా ప్రత్యేక సంచిక మార్కెట్లోకి విడుదల చేసిన జిబిఎన్ టీం

హైదరాబాద్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దసరా పర్వదినం పురస్కరించుకొని ఆదర్శ కిరణం దసరా ప్రత్యేక సంచికను జిబిఎన్ టీం మార్కెట్లోకి విడుదల చేసింది. జిబిఎన్ టీం పంగాల సుజాత బాల్రాజ్ గౌడ్ దంపతుల సారథ్యంలో వెలువడుతున్న ఆదర్శ కిరణం మాసపత్రిక దసరా ప్రత్యేక సంచికను గౌడ్ బిజినెస్ నెట్వర్క్ టీం కీలక సభ్యులు డాక్టర్ విజయభాస్కర్ బండిపెల్లి, బుర్ర శ్రీనివాస్, సమ్మయ్య గౌడ్ , రాము, పందాల మదన్మోహన్, పేరం శివ నాగేశ్వర్ రావు, గడ్డమీది అనురాధ, పంగాల సుజాత బాలరాజు గౌడ్ దంపతులు ఆదురు జ్యోతి, రాచమల్ల గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ బాలకృష్ణ గౌడ్ మార్కెట్లోకి విడుదల చేశారు. 51వ వారాలుగా నిర్విరామంగా నడుస్తూ గౌడ్ వ్యాపారుల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ కొత్త టీం తో ఎక్కువ మందికి ప్రయోజనం కలిగిస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తూ గార్నింగ్ బాడీ అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ గౌడ్ చెప్పారు గౌడ్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన చెప్పారు

డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి" గారి

99వ జయంతి సందర్భంగా

జానమద్ది సాహితి పీఠం, కడప వారిచే

11వ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవానికి

మిమ్ములను బంధుమిత్ర సమేతంగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం...

వేదిక

బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరం

సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, ఎర్రముక్కపల్లె, కడప

తేది - సమయం

29.10.2023 ఆదివారం ఉదయం 10:30 గంటలకు

సభాసమన్వయం

జానమద్ది విజయభాస్కర్

మేనేజింగ్ ట్రస్టీ, జానమద్ది సాహితీ పీఠం, కడప

నిర్వహణ

జానమద్ది కుటుంబ సభ్యులు - మిత్రులు

చరవాణి : 94406 73556; 91826 35519

జానమద్ది సాహితీ పీఠం, కడప వారిచే

సాహిత్య సేవా పురస్కార ప్రదాన సభ

పురస్కార గ్రహీతలు

డా॥ నాగసూరి వేణుగోపాల్ గారు

ప్రముఖ రచయిత మరియు విశ్రాంత సంచాలకులు ఆకాశవాణి

సభాధ్యక్షులు

శ్రీ కరణం సత్యనారాయణరావుగారి రామారావు గారు

కార్యనిర్వహణాధికారి, శ్రీ కనకదుర్గ ఆలయం, విజయవాడ

ముఖ్య అతిథి

గౌ॥ శ్రీ జస్టిస్ ఉపమాక దుర్గా ప్రసాద్ రావు గారు

న్యాయమూర్తులు, ఆం.ప్ర. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం

గౌరవ అతిథులు

శ్రీ ఎం.వి. రామచంద్రారెడ్డి గారు

శాసనమండలి సభ్యులు

ఆచార్య శ్రీ చింతా సుధాకర్ గారు

ఉపకులపతి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

డా॥ వై.పి. వెంకటసుబ్బయ్య గారు

కులసచివులు, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

కీ॥శే॥ డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి 'బ్రౌన్ శాస్త్రి' స్మారక ఉపన్యాసం

అంశం : తెలుగు భాషా ప్రాశస్త్యం - పద్యవైభవం

ప్రధానవక్త : శ్రీ యలమర్తి మధుసూదన

ప్రముఖ కవి, గాయకులు

ఏపీలో కరువు తాండవిస్తుంటే...

-సీఎం జగన్ మైండ్ ఎప్పుడు జైలు,కోర్టుల చుట్టే తిరుగుతోంది

-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సీఎం జగన్ మైండ్ ఎప్పుడు జైలు,కోర్టుల చుట్టే తిరుగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఏపీలో కరువు తాండవం చేస్తోందని రామకృష్ణ అన్నారు. నియంత పాలన సాగుతోందని ధ్వజమెత్తారు కేంద్రం ఇతర కరువు రాష్ట్రాల్లో పర్యటన చేస్తుంటే... ప్రభుత్వాలు నివేదికలు అందిస్తున్నాయన్నారు. ఇక్కడ జగన్ మాత్రం పట్టించుకోరన్నారు. రైతులు వేల రూపాయలు వెచ్చించారని.. సరైన సమయంలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని రామకృష్ణ అన్నారు. జగన్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వ మన్నారు. గతంలో ఎప్పుడు శ్రీశైలం, సాగర్ డ్యాంలలో ఇంతటి నీటి కొరత లేదన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తాగునీటి సమస్య కూడా జఠిలం అయ్యే అవకాశం ఉందన్నారు. "రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది. పుంగనూరులో టీడీపీ కార్యకర్త చొక్కా విప్పించడం,సైకిల్ కి కట్టుకున్న టీడీపీ జెండా తొలంగించడం నీచాతినీచం. ఇది కేవలం టీడీపీ సమస్య కాదు. ఇది ప్రజాస్వామ్యానికే విరుద్ధం. ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతున్న జగన్ సర్కార్ పై ప్రతిఒక్కరూ పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఫోరెన్సిక్ ఆడిట్ సీతారామన్‌కు పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు. మొదటిసారి ఫోరెన్సిక్ ఆడిట్ అనే పదాన్ని వింటున్నాం. రాష్ట్రం అప్పులకుప్పలా మారడానికి సహకారం అందించింది కేంద్రం కాదా? బీజేపీ,వైసీపీ డ్రామాలు ఆడుతోంది. వైసీపీ ప్రభుత్వం నడుస్తోంది బీజేపీ సహకారంతోనేనని టీడీపీ, జనసేన గమనించాలి" అని రామకృష్ణ అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వలస కూలీల దుర్మరణం బాధాకరం - పవన్ కల్యాణ్

అమరావతి, అక్టోబర్ 26:కర్ణాటక రాష్ట్రంలోని చిక్కబళ్లాపూర్ సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఎపికి చెందిన 13 మంది వలస కూలీలు దుర్మరణం పాలవడం ఆవేదన కలిగించిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పేద కుటుంబాలకు చెందిన వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

తగినంత నష్ట పరిహారం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వ అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు పవన్ కల్యాణ్. ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల ప్రాంతానికి చెందిన వీరంతా ఉపాధి కోసం కర్ణాటకకు వెళ్తుండగా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, తమ ప్రాంతంలోనే వారికి ఉపాధి అవకాశాలు లభించి ఉంటే పొరుగు రాష్ట్రాలకు వలసపోయే అవసరం ఉండేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు..

సామాజిక సాధికారతతోనే సంక్షేమ సాధన - వైస్సార్సీపీ

శ్రీకాకుళం, అక్టోబర్ 26: సామాజిక సాధికారతతోనే సంక్షేమ సాధన సాధ్యమౌతుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నిరూపించారని మీడియాతో వైస్సార్సీపీ ముఖ్యనాయకులు తెలిపారు . గురువారం ఇచ్ఛాపురంలో సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభమవుతున్న సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ముందుగా జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, సామాజిక బస్ యాత్ర లో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, అన్ని వర్గాల వారు పాల్గొనాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ బీసీ సాధికారతే లక్ష్యంగా ఐదుగురు బీసీ ఉప ముఖ్యమంత్రులు, 56 కార్పొరేషన్ చైర్మన్ ల ను నియమించారన్నారు. ఎవరి సిఫార్సు లేకుండా ప్రజలకు పథకాలు అందుతున్నాయన్నారు. మేనిఫెస్టో ను ఖురాన్, బైబిల్, భగవత్ గీత గా భావించి అమలు చేసామని తెలిపారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం ప్రాధాన్యత రంగాలుగా తీసుకున్నామన్నారు. అత్యంత సమర్థవంతంగా భూముల రీసర్వే చేపట్టామన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ పాలనలో సాకారమైందన్నారు. ఆరోగ్య సురక్ష పథకం లో ప్రజల ఆరోగ్యం పై వీధి వీధి న జల్లెడ పట్టి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ విషయాలు సామాజిక సదస్సుల్లో వివరిస్తామన్నారు. అన్ని నియోజక వర్గాలులో దశలవారీగా యాత్ర నిర్వహిస్తామన్నారు.

నాడు నేడు ద్వారా విద్యా సాధాకారత సాధించామన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచామన్నారు. వంశధార ప్రాజెక్ట్ ను సమర్థవంతంగా నడుపుతున్నామని చెప్పారు. సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్ట్ నిర్మాణం శరవేగం గా జరుగుతోందన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నుండి ప్రారంభం అయిన సామాజిక సాధికార యాత్రను జయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలే కాకుండా మరికొన్ని హామీలు కూడా నెరవేర్చామన్నారు. నాలుగున్నరేళ్లు గా ఏమి చేసామో ఈ యాత్ర ద్వారా మరో సారి చెప్పాలనుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రం లో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రను బట్టబయలు చేస్తామన్నారు. బడుగులకు భరోసా కల్పించామని వివరించారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుండి 6 శాతానికి తగ్గిందని తెలిపారు. పేదవారి పక్షాన సీఎం జగన్, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉన్నారని చెప్పాలన్నారు.

ఈ సమాజానికి పనికొచ్చే నాయకుడు జగన్ ఈ రాష్ట్రానికి దొరికారన్నారు. పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి మాట్లాడుతూ సీఎం జగన్ అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్నారన్నారు. ప్రజల దీవెనలు సీఎం జగన్ కు ఉండాలన్నారు. గిరిజన సంక్షేమం జగన్ వల్ల సాధ్యమైంది. గిరిజనులు గర్వపడేలా చేశారన్నారు. గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి, మంత్రి పదవి దక్కిందన్నారు. గిరిజన కమిషన్ లో వేధాపులను నియమించారని వివరించారు.

ఈ ప్రెస్ మీట్ లో పార్టీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, డాక్టర్ సీదిరి అప్పలరాజుమేరుగ నాగార్జున, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే వి కళావతి, గొర్లె కిరణ్ కుమార్, ఎంఎల్సీ లు దువ్వాడ శ్రీనివాస్, వరుదు కల్యాణి, కుంబా రవిబాబు, యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, కార్పొరేషన్

కరోనా కంటే భయంకరమైనది కాంగ్రెస్ -పైళ్ల వనితాశేఖర్ రెడ్డి

నల్గొండ, అక్టోబర్ 26:కరోనా కంటే అతి భయంకరమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనితా శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి మండలం లోని అనాజీపురం, సమాత్ పల్లి, భువనగిరి పట్టణ కేంద్రంలో భారాస అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏనాడు కూడా రైతులను పట్టించుకోని పార్టీ , సంక్షేమాన్ని కోరని పార్టీ కాంగ్రెస్ అన్నారు. నేడు రేవంత్ రెడ్డి ఎన్నికల కమిషన్ కు రైతు బంధు ఆపాలని పిర్యాదు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులకు 3 గంటల విద్యుత్ చాలని, ఇప్పుడు రైతు బంధు ఇవ్వొద్దని చెప్పడం రైతుల వ్యతిరేకమే అని అన్నారు.

గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలు వస్తే నీలదీయలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోలో నిర్ణయించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్ తోని సాధ్యమవుతుందని అన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నారు.

కౌంటింగ్ సెంటర్లలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి-జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా

మెదక్, అక్టోబర్ 26: (నేటినిజం ప్రతినిధి):సాధారణ ఎన్నికలు 2023 లో బాగంగా స్థానిక జఖఖీ ఇంజనీరింగ్ కలశాల లో గురువారం మెదక్ 34, నర్సాపూర్ 37 ,నియోజకవర్గ లా కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు .కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని,నవంబర్ 15 లోపు కౌంటింగ్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇంటర్ నెట్.మీడియా పాయింట్, బారికేడ్లను,విద్యుత్ సరఫరా ,త్రాగు నీరు, లాంటి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ అనంతరం ఇఎఓ లు,ఎఎ ప్యాట్‌లను భద్రపరచడానికి పిల్లికోట్యాల్ లో నీ పాత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సాద్యసాద్యాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ,నర్సాపూర్ ఆర్డీఓలు అంబదాస్ , శ్రీనివాస్, మెదక్, హవేలీఘణపుర్ తహసీల్దార్ లు శ్రీనివాస్ , నారాయణ ఈ ఈ పి ఆర్ సర్సింలు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

కర్నూలులో టీడీపీ వినూత్న నిరసన.. ఉరి వేసుకుంటూ నిరసన వ్యక్తం చేసిన నేతలు

అమరావతి, అక్టోబర్ 26:రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసరాల వస్తువుల ధరలు పెరగడం, వర్షాలు లేక పంటలు ఎండిపోవడం, నిరుద్యోగులకు ఉపాధి లేక పోవడం, నకిలీ మద్యంతో ప్రాణాలు పోవడం, ఇసుక దందా పెరగడంతో పాటు పన్నుల భారం పెరగడంతో రాష్ట్ర ప్రజానీకం ఈ రాష్ట్రంలో బ్రతకలేక తమకు ఉరే గతి అంటూ ఉరి వేసుకుంటున్నారని దీనిని ఖండిస్తూ గురువారం కర్నూలు నియోజకవర్గం పార్టీ ఇన్చార్జీ టీ.జీ.భరత్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉరి వేసుకుంటూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాన్యులు బ్రతికే స్థితి లేదని, స్వయానా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలే ఇసుక మాఫియా నడిపిస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని, లిక్కర్ మాఫియా డబ్బు మొత్తం జగన్ ఇంటికి చేరుతుందన్నారు. ఆర్థిక నేరాలు చేసి జైలు జీవితం గడిపిన వారు 10సంవత్సరాలుగా బయట తిరుగుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచించే ప్రజానాయకుడు చంద్రబాబునాయుడు 74ఏళ్ళ వయస్సులో అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం, ఎలాంటి నేర నిరూపణ కాకుండా కేవలం రాజకీయ కక్షతో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉంచడం, మేసపూరిత ప్రభుత్వ ఎత్తులను చిత్తుచేసి ఆఖరికి నిజాయితీ గెలుస్తుందన్నారు.

వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం అసాంఘీకమని, న్యాయాన్ని నిర్బంధించడమేనన్నారు. రాష్ట్రంలోని 5కోట్ల ప్రజానీకం జగన్ ప్రభుత్వం మారాలని కోరుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని, 2024 ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, అధర్మ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపగిలి మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరమర్శిస్తున్నారని, అందులో భాగంగా కర్నూలు జిల్లాలో మరణించిన కార్యకర్తలను కూడా భువనేశ్వరి పరమర్శిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, జె. తిరుపాల్ బాబు, సోమిశెట్టి నవీన్, నంది మధు, మహేష్ గౌడ్, ఎల్లప్ప, యస్.అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావు చౌదరి, గున్నా మార్క్ చిన్నమ్మి, సుంకన్న, రవిచంద్ర శర్మ, రమీజ్, పౌల్ రాజ్, తమ్మోజి, అఖిల్, ప్రభాకర్, రమణ, ఇలియాజ్, రామాంజనేయులు, రామక్రిష్ణ మొదలగు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం అన్నీ ఇచ్చింది- మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో లబ్ధిదారురాలు తిరుపతమ్మ

మహబూబ్‌నగర్, అక్టోబర్ 26:మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలకొండలో ఇంటింటికి వెళ్లి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా కాలనీలోని ఓ ఇంటికి వెళ్లగా? అక్కడ ఆసక్తికరమైన సంఘటన జరిగింది. పాలకొండకు చెందిన తిరుపతమ్మ ఇంటికి వెళ్లగా ఆమె కట్టెల పొయ్యిపై వేడివేడిగా జొన్న రొట్టెలు చేస్తూ కనిపించింది. అయ్యో తిరుపతమ్మ గ్యాస్ ధర ఎక్కువైందని కట్టెల పొయ్యి మీద చేస్తున్నావా? మోడీ పెంచిన గ్యాస్ ధరను మేం భారం భరించి మీకు జనవరి నుంచి రూ.400 చేస్తున్నామని ఇక త్వరలోనే మీకు కట్టెల పొయ్యి నుంచి విముక్తి లభిస్తుందని అన్నారు.

అనంతరం మంత్రి కొద్దిసేపు రొట్టెలను పెనంపై కాల్చి సాయం చేశారు. ఈ సందర్భంగా పొద్దున్నే ఇంటికి వచ్చిన మంత్రికి తిరుపతమ్మ వేడివేడి రొట్టెలు అందించగా.. రొట్టె తింటూ మంత్రి ఆవెంతో ముచ్చటించారు. తాము తెలంగాణ ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను లబ్ధి పొందామని తిరుపతమ్మ మంత్రికి తెలిపింది. కచ్చితంగా తాము కారు గుర్తుకే ఓటేస్తామని పేర్కొంది. ఒక్క తమ ఇంటికే రైతుబంధు, రైతు రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వస్తున్నదని తెలిపింది. 24 గంటల ఉచిత కరెంటు వల్ల సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నామని వివరించింది.

2014కు ముందు ట్యాంకర్ తో నీళ్ళు వచ్చేవని, తాగునీళ్ల కోసం గొడవపడే పరిస్థితి ఉండేదని, బలమున్నోళ్లకే నీళ్లు దొరికేవని వాపోయింది. ఇప్పుడు ఆనాటి కష్టాలన్నీ సమిసిపోయాయని, ఇంటికే నేరుగా నల్లా ద్వారా మంచినీళ్లు వస్తున్నాయని ఎంతో సంతోషంగా జీవిస్తున్నామని పేర్కొంది. సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు తాము అండగా ఉంటామని తెలిపింది. భవిష్యత్తులోనూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొంటూ అక్కడి నుంచి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక కౌన్సిలర్ నరేందర్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

NEP-2020 అమలుపై యూనియన్ వెస్ట్రన్ జోన్ వైస్ ఛాన్సలర్ల సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:జాతీయ విద్యా విధానం-2020 అమలుపై పశ్చిమ జోన్ వైస్ ఛాన్సలర్ల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి ఉ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ప్రసంగించారు. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్; ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య, మరియు ఉన్నత మరియు సాంకేతిక విద్య, చట్టం, న్యాయ, శాసనసభ మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, గుజరాత్ ప్రభుత్వం, శ్రీ రుషికేష్ పటేల్; రాష్ట్ర మంత్రి, పార్లమెంటరీ వ్యవహారాలు, ప్రాథమిక, మాధ్యమిక మరియు వయోజన విద్య, ఉన్నత విద్య, గుజరాత్ ప్రభుత్వం, శ్రీ ప్రఫుల్ పన్నేరియా; ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రధాన్ ప్రసంగిస్తూ, NEP 2020 యొక్క గ్రౌండ్ ఇంప్లిమెంటేషన్‌ను వేగవంతం చేయడానికి ఈ 1వ జోనల్-స్థాయి సమావేశాన్ని నిర్వహించినందుకు గుజరాత్ ప్రభుత్వం మరియు బరోడా మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాలయాన్ని అభినందించారు. అమలుకు సంబంధించిన విధానాలు, రోడ్‌మ్యాప్ మరియు వ్యూహాలను వివరించే ప్రయాణం అని ఆయన అన్నారు. 2022లో గంగా తీరంలో కాశీలోని శిక్షా సమాగమం వద్ద ప్రారంభమైన NEP 2020 నుండి నేటి నర్మదా పీఠభూమిలో నిర్వహించబడుతున్న జోనల్ సదస్సు భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తును రూపొందించడంలో నిర్వచించే పాత్రను పోషిస్తుంది. భారతీయ భాష, భారతీయ జ్ఞాన పరంపర, నైపుణ్యం, ఉపాధి మరియు వ్యవస్థాపక విద్య ఔఇఖ యొక్క ప్రాధాన్యతా రంగాలు. ఈ జోనల్ కాన్ఫరెన్స్ కొత్త సంస్కృతి అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని మరియు మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ యొక్క ఉత్తమ అభ్యాసాలు, మల్టిపుల్ ఎంట్రీ-ఎగ్జిట్ మరియు సమర్థవంతమైన ఔఇఖ అమలు ద్వారా అందరికీ సమానమైన అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఏడుపై మండల సదస్సు చర్చనీయాంశం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు

జోనల్ కాన్ఫరెన్స్ NEP యొక్క అనేక ప్రాధాన్యతా రంగాలపై, ముఖ్యంగా విద్య యొక్క నాణ్యత, విద్యలో నైపుణ్యం పర్యావరణ వ్యవస్థ, పరిశోధన, ఆవిష్కరణ ఉ విద్యలో వ్యవస్థాపకత, భారతీయ జ్ఞాన పరంపర ఉ అంతర్జాతీయీకరణపై చర్చిస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడి నుండి మొలకెత్తిన విధానాలు, ఆలోచనలు మరియు రోడ్‌మ్యాప్‌లు ఉత్తమ అభ్యాసాలు ఉ కేస్ స్టడీ యొక్క సంకలనంగా మార్చబడతాయని మరియు NEP అమలుకు ఒక ఏకరీతి విధానానికి మార్గం సుగమం చేయడం కోసం కళాశాల స్థాయిలో అందించబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాన్ఫరెన్స్ సందర్భంగా అనేక సాంకేతిక సెషన్‌లు నిర్వహించబడ్డాయి, ఇందులో నాణ్యమైన విద్య మరియు పాలన-ఉన్నత విద్యకు ప్రాప్యతపై ప్యానెల్ చర్చలు ఉన్నాయి; సాంఘిక-ఆర్థికంగా వెనుకబడిన సమూహాల (SEDGలు) సమానమైన మరియు సమగ్ర విద్యా సమస్యలు; విద్య మరియు స్కిల్లింగ్ ఫ్యూచర్ వర్క్‌ఫోర్స్ మధ్య సినర్జీని సృష్టించడం; స్కిల్లింగ్, ఇండస్ట్రీ కనెక్షన్ మరియు ఎంప్లాయబిలిటీ ఏకీకరణ ద్వారా సంపూర్ణ విద్య; ఇన్నోవేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్; పరిశోధన మరియు అభివృద్ధి; విద్య అంతర్జాతీయీకరణ; మరియు భారతీయ విజ్ఞాన వ్యవస్థ.

యుజిసి, ప్రొఫెసర్ ఎం. జగదీష్ కుమార్; +AICTE చైర్మన్, ప్రొఫెసర్ టిజి.. సీతారాం; ది మహారాజా సాయాజీరావు యూనివర్సిటీ ఆఫ్ బరోడా వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ విజయ్ కుమార్ శ్రీవాస్తవ; డాక్టర్. హస్ముఖ్ అధియా; ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు, వైస్ ఛాన్సలర్లు మరియు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

మన కాలపు సవాళ్లకు భారతదేశం ఒక సమస్య పరిష్కారంగా పరిగణించబడుతోంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:భారతదేశం మరియు దాని సంస్థల ప్రతిష్టను కళంకం చేయడానికి మరియు కళంకం చేయడానికి కొన్ని శక్తులు చేస్తున్న తప్పుడు కథనాలను నిర్మూలించాలని మరియు తటస్థీకరించాలని ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంఖర్ ఈరోజు యువతకు పిలుపునిచ్చారు. ఐఐటీ ఢిల్లీలోని అధ్యాపకులు ఉ విద్యార్థులతో ఈరోజు సంభాషించిన ఉపరాష్ట్రపతి, ఐఐటీలు ఉన్నత శ్రేణిలో ఉన్న వారికే సేవలు అందిస్తున్నాయన్న కథనంపై తన వేదనను వ్యక్తం చేశారు. "ఐఐటీలు, నాకు ఖచ్చితంగా తెలుసు, గ్రామ ప్రజలు వస్తారు, సామాన్య నేపథ్యం నుండి వచ్చినవారు వస్తారు, చాలా కష్టపడి సంపాదించిన వ్యక్తులు, కానీ ఒక భిన్నమైన ముద్రను బయట ప్రపంచానికి అమ్ముతారు," అని అతను చెప్పాడు. ఈ ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రవేశం కేవలం మెరిట్ మరియు మెరిట్ ఆధారంగా మాత్రమే జరుగుతుంది.

శ్రీ ధంఖర్ ఇంకా మాట్లాడుతూ "కొన్ని విచిత్రమైన కారణాల వల్ల, మన ఎదుగుదల కొందరికి జీర్ణించుకోలేని విధంగా ఉంది. కొందరైతే ఆ మేరకు వెళ్లి భారత్ కంటే పాకిస్థాన్‌కు మంచి హంగర్ ఇండెక్స్ ఉందని చెప్పవచ్చు. వారు ఎంత దూరం వెళ్లగలరో ఊహించండి. వారికి కొన్ని సమస్యలు ఉన్నాయి, వీటిని ఐఐటి వంటి సంస్థలు పరిష్కరించాలి, ఈ దేశం యొక్క ఎదుగుదలకు జీర్ణవ్యవస్థ ఎందుకు వికర్షకంగా ఉందో తెలుసుకోవడానికి, ఏదో ఒకటి చేయాలి.

శ్రీ ధంఖర్ తన ప్రసంగంలో, "భారత్ 2047 అనేది కేవలం దృష్టి కాదు, ప్రపంచాన్ని మించిన వాస్తవికత" సాకారం చేసేందుకు కృషి చేస్తున్నప్పుడు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ మరియు గ్రీన్ ఎనర్జీ వంటి అత్యాధునిక సాంకేతికతలపై విద్యార్థులు తమ ప్రయత్నాలను కేంద్రీకరించాలని కోరారు. మన కలల గురించి". అతను విద్యార్థులను 'పెద్ద కలలు కనండి, నిర్ణయాత్మకంగా ఆలోచించండి మరియు ఎప్పుడూ తాత్కాలికంగా ఉండకండి' అని ప్రోత్సహించాడు.

జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్‌ను సుస్థిర శక్తి వనరుగా గ్రీన్ హైడ్రోజన్‌ని వేగవంతం చేయడంలో ముఖ్యమైన చొరవగా ప్రశంసించడం. 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మరియు ఎగుమతి కోసం భారతదేశం గ్లోబల్ హబ్‌గా మారుతుందని, ఇది "8 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తుంది మరియు 6 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుంది" అని ఆయన హైలైట్ చేశారు.

క్వాంటం టెక్నాలజీ నేతృత్వంలోని ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి నేషనల్ క్వాంటం మిషన్‌ను 'క్వాంటం జంప్ ఫర్ ఇండియా'గా ప్రస్తావిస్తూ, భారతదేశాన్ని అగ్రగామి దేశంగా మార్చే ఈ ప్రాజెక్ట్ కోసం ఏప్రిల్ 19, 2023న కేంద్ర మంత్రివర్గం 6000 కోట్ల రూపాయలకు పైగా ఆమోదించిందని శ్రీ ధంఖర్ తెలియజేశారు. తాజా పర్యావరణ వ్యవస్థ.

ఐఐటీలను 'దేశాన్ని మరియు ప్రపంచాన్ని మార్చిన క్రూసిబుల్స్'గా గుర్తించిన ఉపరాష్ట్రపతి, భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఐఐటీలు పోషించిన కీలక పాత్రను నొక్కి చెప్పారు. భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన సంస్థల నాయకులు ఎఐ బ్యాడ్జ్‌ను గర్వంగా కలిగి ఉన్నారని కూడా ఆయన సూచించారు.

'మన దేశ వృద్ధికి మూలాధారం' అని ఆర్థిక జాతీయవాదం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, శ్రీ ధంఖర్ మన ముడి పదార్థాలు మన సరిహద్దుల్లోనే ఉండాలనే కీలక సూత్రాన్ని నొక్కి చెప్పారు. విలువ జోడింపు దేశీయంగా అమలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అంతేకాకుండా, కొన్ని రోజువారీ వస్తువులను దిగుమతి చేసుకునే మన అభ్యాసం మన విదేశీ మారకపు నిల్వలను తగ్గించడమే కాకుండా, సంభావ్య ఉపాధి అవకాశాలను మన శ్రామికశక్తిని నిరాకరిస్తున్నదని ఆయన హైలైట్ చేశారు.

ప్రపంచ స్థాయి విద్యను ప్రజాస్వామికీకరించడంలో దేశవ్యాప్తంగా ఎఎల ప్రభావం విస్తృతంగా ఉందని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు, అదే సమయంలో ఎఎలను సమాజంలోని ఉన్నత వర్గాలకు మాత్రమే అని లేబుల్ చేసే తప్పుడు కథనాల వ్యాప్తికి వ్యతిరేకంగా హెచ్చరిస్తున్నారు. భారత్ మరియు దాని సంస్థల ప్రతిష్టను కలుషితం చేసే మరియు కళంకం కలిగించే ఏదైనా భారత వ్యతిరేక కథనాలను 'జాగ్రత్త పద్ధతిలో" ఎదుర్కోవాలని ఆయన విద్యార్థులను కోరారు.

పునరుత్థానమైన భారత్‌కు అగ్రగామిగా భారతదేశపు యువకులను పిలుస్తూ, అటువంటి ప్రకాశవంతమైన మనస్సుల ద్వారా జ్ఞానం మరియు విద్యను పొందడం సామాజిక మార్పును తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని అన్నారు. తమ కౌంటీల్లోనే ఐఐటీ క్యాంపస్‌ను పెంపొందించుకోవడంపై ప్రపంచవ్యాప్త ఆసక్తి, మధ్యప్రాచ్యంలో ఐఐటీ ఢిల్లీ చేస్తున్న ప్రయత్నాల విశ్వసనీయతను తెలియజేస్తోందని వైస్ ప్రెసిడెంట్ అన్నారు.

ఐఐటీ ఢిల్లీ పర్యటన సందర్భంగా, ఉపరాష్ట్రపతి ఐఐటీ ఢిల్లీలోని సెనేట్ సభ్యులతో కూడా సంభాషించారు. ఎఎం ఢిల్లీ డైరెక్టర్, ప్రొఫెసర్ రంగన్ బెనర్జీ, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర ప్రముఖులు విద్యార్థుల ఇంటరాక్షన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 26:కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రైతు వ్యతిరేక పార్టీ అని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మక్తల్ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. మొన్న అమెరికాలో తెలంగాణ రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని, మూడు గంటలు కరెంటు ఇస్తే మూడు ఎకరాలు పారుతుందన్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇప్పుడేమో రాష్ట్రంలో అమలవుతున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిలో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం ద్వారా మరోసారి కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీగా తనకు తాను నిరూపించుకుందన్నారు. గురువారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ? కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంక్షేమ పథకాలు నిలిపివేయాలని, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం ద్వారా ఆ పార్టీ రైతులకు ప్రజలకు ఏం చెప్పదలచుకుందో అర్థమైపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కోరడం ద్వారా రైతులు బాగుపడాలన్న ఆకాంక్ష ఆ పార్టీకి లేదని స్పష్టమవుతుందన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా పోతున్నాయని, కుంటూ కుంటూ కర్ణాటకలో గెలిచింది తప్ప ఆ పార్టీ గొప్పతనం ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకను బూచిగా చూపి తెలంగాణలో గెలవాలని కలలుగంటున్నదనీ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాల ద్వారా ఆ పార్టీ పునాదులు కదిలించడం ఖాయమన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని కర్ణాటక ప్రాంతానికి చెందిన రైతులు నరహద్దుల్లోని భైరంపల్లిలో జరుగుతున్న ఎన్నికల ప్రచార సమావేశానికి వచ్చి మా గ్రామాలను కూడా నైజాం పాలన మాదిరిగా తెలంగాణలో కలపాలని కోరుకుంటున్నారని వారు తెలిపారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో రైతులే ఖతం చేయనున్నారని వారు పేర్కొన్నారు.

తెలంగాణ వచ్చాక రైతాంగం సుభిక్షంగా జీవనాన్ని గడుపుతోందన్నారు. రైతు సంక్షేమ రాజ్యం కోసం 73 లక్షల మంది రైతులకు రైతుబంధు పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు. ఆన్ గోయింగ్ పథకాలు నిలిపివేయాలని కోరడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. రైతుల ఆగ్రహ జ్వాలల్లో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో బూడిద కావడం ఖాయమన్నారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా రైతు పథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో తరిమికొట్టాలని వారు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షురాలు చిట్టెం సుచరిత రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా మహిపాల్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, చిన్న హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

"వృధా నుండి సంపద" భావనపై అవగాహన కల్పించింది- డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్ఫూర్తితో "స్వచ్ఛత" ప్రచారం, 'వృధా నుండి సంపద' భావనపై అవగాహన కల్పించింది. ఉత్పాదక మార్గాల కోసం వ్యర్థ పదార్థాల పునర్వినియోగం మరియు పునర్వినియోగం కోసం ఆవిష్కరణ మరియు సాంకేతికత యొక్క అప్లికేషన్ గురించి ఇప్పుడు మంచి అవగాహన ఉంది.

కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ ఉ టెక్నాలజీ, ఓనీ ఖఊ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్, డా. జితేంద్ర సింగ్, ఈ వారం యొక్క పురోగతిని సమీక్షించిన తర్వాత ఈరోజు ఇక్కడ విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు- స్వచ్ఛతా ప్రత్యేక ప్రచారం 3.0 భారత దేశంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయబడుతోంది.

వ్యర్థాలను తెలివిగా వేరు చేయడానికి మరియు ఫలిత పదార్థాలను వేగంగా పారవేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మరియు డ్రోన్‌ల త్రిమూర్తులను డాక్టర్ జితేంద్ర సింగ్ సమర్థించారు.

"ఇప్పుడు, ఘన మరియు ద్రవ వ్యర్థాలను వేరు చేయగల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నడిచే మాడ్యూల్‌ను మనం కలిగి ఉంటే, దానిని మోసుకెళ్లే రోబోట్ ఉంది మరియు డ్రోన్‌లో లోడ్ చేస్తుంది మరియు డ్రోన్ స్వయంచాలకంగా ఎగిరి సంబంధిత వాటికి తీసుకువెళుతుంది. గమ్యం, "అతను చెప్పాడు.

ప్రతి చెత్తాచెదారం తిరిగి విలువైనదేనని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, టెక్నాలజీ డెవలఎంట్ బోర్డ్ మరియు సిఎస్ఐఆర్ ఇటీవల 'రీసైక్లింగ్ ఆన్ వీల్స్' బస్సును ప్రారంభించాయని, ఇది దాని కదలిక కారణంగా వివిధ ప్రదేశాలలో వ్యర్థాలను ఉత్పత్తి చేయగలదని చెప్పారు. డెహ్రా డన్ ఆధారిత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం సంయుక్తంగా ఉపయోగించిన వంట నూనెను సేకరించి జీవ ఇంధనంగా మార్చే రీపర్పస్డ్ యూజ్డ్ కుకింగ్ ఆయిల్ వ్యాన్‌ను అభివృద్

అసత్య వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): ఎన్నికల కమిషన్ నియమావళి మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తుగా అనుమతి పొందిన వాటినే ప్రసారం, ముద్రణ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఛానళ్లలో ప్రసారాలకు, ప్రింట్ మీడియాలో ప్రకటనలకు సంబంధించి ముందస్తుగా అనుమతి పొందకుండా ప్రచురించడం, ప్రసారం చేయడం ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు వస్తుందని, ఆ ఖర్చును అభ్యర్థి పేర చూపించడం జరుగుతుందన్నారు. నామినేషన్ వరకు ఖర్చును ఆయా పార్టీల ఖాతాలో, నామినేషన్ వేసినప్పటి నుండి అభ్యర్థి ఖర్చు క్రింద చూయించడం జరుగుతుందన్నారు. అభ్యర్థి పేర వారి అనుచరులు ఖర్చు చేసిన ఆ ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూయించడం జరుగుతుందని, ఒక వేళ అభ్యర్థి సమ్మతించకుంటే పబ్లిషర్ పై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రకటనలకు సంబంధించిన స్క్రిప్ట్, వీడియో, ఖర్చు, తదితర వివరాలను నిర్ణీత దరఖాస్తు ఫారం వెంట సమర్పించాలని, వాటిని పరిశీలించి ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తెలుపుతుందన్నారు. అనుమానిత చెల్లింపు వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజీలు, సినిమా హాళ్లలో, రేడియోలలో ప్రకటనలకు సంబంధించి ముందస్తుగా అనుమతి పొందాలని సూచించారు. అదేవిధంగా నిబంధనలననుసరించి ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించేటప్పుడు తప్పనిసరిగా అనుమతి పొందాలని సూచించారు. వాటిపై ప్రింటర్, ప్రచురణ కర్త పేరు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్, ప్రతుల సంఖ్యతో పాటు ప్రింటింగ్ చార్జీల వివరాలను, ముద్రితమైన ప్రచార సామాగ్రి, పబ్లిషర్ ఇచ్చిన డిక్లరేషన్ కాపీని సమర్పించాలని సూచించారు.

అసత్య వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వచ్చిన మెస్సేజ్ లో వాస్తవం గ్రహించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కు 2 రోజుల ముందు సైలెన్స్ పీరియడ్ చాలా కీలకమని న్యూస్ రిపోర్టింగ్ లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో నిర్దిష్టంగా పేర్కొనడం జరిగిందని, ఆ మేరకు నడుచుకోవాలన్నారు. సభలు, సమావేశాలకు, లౌడ్ స్పీకర్ లకు, వాహనాలకు ముందస్తుగా అనుమతి పొందాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుందని, సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఎన్నికలకు సంబంధించి ఏదేని సమాచారం కోసం 1950 కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు కిషన్, సింహరావు, శాంతి కుమార్, సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి - సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం 'ఫ్లాగ్ డే' పురస్కరించుకొని సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, కరీంనగర్, మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అందరితో పాటు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సమాజ రక్షణ వీరులు నిరంతర ధీరులు, ప్రాణాలను కూడా లెక్కచేయని విధి నిర్వహణ రక్షకులు, ప్రకృతి విలయతాండవం చేస్తే అభయమిచ్చి కాపాడే ఆప్తులు, నిద్రించే సమాజానికి నిద్రపోని కాపలాగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు, రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది తలసేమియా, సికిల్ సెల్ అనీమియా అలాగే డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం అని వారికి సహాయం కోసం అమర వీరుల స్మారకార్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని యువకులు, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారన్నారు.

సిరిసిల్ల, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించారన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసేందుకు పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వచ్చి ఉత్సాహంగా పాల్గొనడం అభినందించదగిన విషయమని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచారి, రవికుమార్, సి.ఐ లు ఉపేందర్, సధన్ కుమార్, శశిధర్ రెడ్డి, కరుణాకర్, కృష్ణకుమార్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ సిబ్బంది, యువకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గుడ్ల రవి, వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, కరీంనగర్ అధ్యక్షులు కేశవరెడ్డి, మంచిర్యాల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరాలు

హైదరాబాద్ అక్టోబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఆరోగ్యం సరిగా లేకుంటే ఎంత సంపద ఉన్నా వృధా, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల నానుడి అక్షర సత్యమని మనిషి జీవితంలో ఎంత సిరిసంపద ఉన్నా ఆరోగ్యవంతమైన జీవితం లేకుంటే ప్రయోజనం లేదని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు. నేడు కూకట్పల్లిలోని అంబేద్కర్ నగర్ కాలనీ యందు ఉచిత వైద్య శిబిరాన్ని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి చౌదరి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల ప్రభావం వలన వ్యాధి కారకాలు పెరిగిపోతున్నాయని, దానికి ప్రధాన కారణం ప్రజలు స్వయం కృతాపరాధం వల్లనే జరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల నుండి ప్రజలు బయటపడాలంటే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలంటే వైద్యుల సూచనలు, సలహాలను పాటించాలని స్థానికంగా లభించే ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని తీసుకోవాలని, శారీరక శ్రమలు చేయాలని, ఒత్తిడిలను జయించేలా కృషి చేయాలని సాయి చౌదరి సూచించారు. ప్రతి ఏడాదికి ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. స్థూలకాయము, సమతుల ఆహారము తీసుకోకపోవడం, మానసిక ఒత్తిడి ప్రభావం వలన వ్యాధులు ఎక్కువగా వచ్చేందుకు అవకాశాలు ఉంటాయని సా యిచౌదరి అన్నారు. ముందు జాగ్రత్తగా శారీరక శ్రమ చేయాలని, మానసిక ఒత్తిడిలను జయించడానికి యోగా, మెడిటేషన్ చేయాలని, ఆహారపు అలవాట్లలో మార్పులు చేయాలని, సమతుల్ ఆహారాన్ని తీసుకోవాలని సాయి చౌదరి సూచించారు. అప్రమత్తతో అనారోగ్యానికి స్వస్తి పలకాలని , ఆరోగ్య సంరక్షణ పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, వాతావరణ కాలుష్యంతో రోగాల వ్యాప్తి పెరుగుతుందని సాయి చౌదరి తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు.

కెసిఆర్ భరోసా వైపే ప్రజల మొగ్గు- పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, అక్టోబర్ 26:కెసిఆర్ భరోసా వైపే ప్రజలందరూ ముగ్గు చూపుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గూలాబీ గూటిలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదని కేసీఆర్ భరోసా లో పొందుపరిచిన 17 హామీల నే ప్రజలు నమ్ముతున్నారన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ ఎన్ని డ్రామాలు ఆడిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బారాస అధికారంలోకి రాగానే 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందుతుందని, ఆసరా పింఛన్ 5000 కు పెరుగుతుందని, వికలాంగుల పింఛన్ 6000 కు పెంచుతామని, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. హైటెక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని పెద్దపల్లిలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

బారాస లో వార్డు మెంబర్ అర్కుటి లావణ్య రవి, బీజేపీ యూత్ అధ్యక్షులు గుంటి సాయి,కార్యదర్శి ఎనగందుల అనిల్, అర్కుటి అవినాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి సదయ్య, గంట్ అంజయ్య, కుమార్ ,ఐలయ్య, రాజయ్య, దేవేందర్,దీపక్, బీజేపీ కుందారపు రమేష్,చింటు, మనోహర్,రామకృష్ణ, సతీష్,శంబు, దేవా, నర్సింహా, ఉదయ్, సాయి, విష్ణు, జీతన్, కాంగ్రెస్ గణేష్, సన్నీ, కృష్ణ, నారాయణ లు చేరగా ఎమ్మెల్యే దాసరి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల రైతు కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య ,మండల యూత్ అధ్యక్షుడు గుడుగుల సతీష్,సర్పంచ్ ఎరుకొండ రమేష్, ఎంపీటీసీ సంపత్, ఉప సర్పంచ్ అరుణ -మొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భూమయ్య,మాజీ సర్పంచ్ అంజయ్య, వార్డు మెంబర్ లు ఎరుకొండ తిరుపతి, బండి తిరుపతి, కుమార్, యూత్ అధ్యక్షులు హరీష్, కనుకయ్య, సంజీవ్, అజయ్, ఓదెలు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

సంగారెడ్డిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

-రక్తదానం - ఓపెన్ హౌస్ కార్యక్రమాల నిర్వహణ .

-జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్.

సంగారెడ్డి, అక్టోబర్ 26: (నేటినిజం ప్రతినిధి):పోలీస్ ఫ్లాగ్ డే.. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆధ్వర్యంలో గురువారము నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం, కళ్యాణ మండపంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థులు హాజరయ్యారు అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి, పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు. నేరాలు జరగకుండా నివారించడంలో మరియు జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయి, మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీమ్ లు, భరోసా సెంటర్ ఏవిధంగా పని చేస్తాయి, పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, ఏ సందర్భాలలో ఉపయోగపడతాయి అని వివరించారు. డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్స్ ఏవిదంగా బాంబులను నివృత్తి చేస్తుంది, ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, స్పీడ్ గన్ వినియోగం, బాడీ ఓన్ కెమెరాల యొక్క పని తీరు సైబర్ నేరాలగురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచేయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఎర్యాదు నమోదు చేయాలని వివరించారు. అనంతరం రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ స్వయంగా రక్త దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నాతో పాటుగా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, మరియు సంగారెడ్డి పట్టణ యువకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 38 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుంది అన్నారు. కులమత భేదం లేని, గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టి రక్తానికి వున్న విలువ అటువంటిది, రక్తాన్ని దానం చేసి రక్త ప్రధాతలుగా నిలవండన్నారు.

ఈ రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ తో పాటు, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, రూరల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, ఆర్. ఐ. లు, రాజశేఖర్ రెడ్డి, రామరావు, హన్మిరెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు తదితరులు రక్తాన్ని దానం చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలియజేస్తూ, రెడ్ క్రాస్ సంస్థ వారు డొనేట్ చేసిన సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపీ ఎస్పీ డా. శ్రీ. పి.అశోక్, డా.అనిల్ కుమార్, సూపరిండెంట్, డా. ఆంజనేయులు ఆర్.యం.ఒ., డా. శ్రీలేఖ మెడికల్ అధికారి, డా. జ్యోతి మెడికల్ అధికారి (పోలీసు) రమేష్ కుమార్ డి.ఎస్పీ సంగారెడ్డి, ఎఆర్. డియస్పి జనార్దన్, యస్.బి. ఇన్స్పెక్టర్ శివలింగం, ఉమెన్ పియస్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ యస్.బి ఎస్ఐ యాదవరెడ్డి, పోలీస్ సంఘం అధ్యక్షులు దుర్గరెడ్డి మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు చెందిన రాజు, మోహన్, వాణి, పూలమ్మ, రెడ్ క్రాస్ సంస్థ చందర్, స్రవంతి మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి - నిఘా బృందాలకు కలెక్టర్, సి.పి దిశానిర్దేశం

నిజామాబాద్, అక్టోబర్ 26:ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సూచించారు. రాష్ట్ర శాసనసభ -2023 ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాల అధికారులకు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయా పార్టీలు, అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఐదు రాష్ట్రాలలో శాసన సభ ఎన్నికలు జరుగుతుండగా, ఎన్నికల వ్యయం విషయంలో ఎలక్షన్ కమిషన్ తెలంగాణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిఘా బృందాలు సమర్ధవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని హితవు పలికారు.

ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, అన్ని పార్టీలు, అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమదృష్టితో వ్యవహరించాలన్నారు. తమపట్ల వివక్షను ప్రదర్శించారనే ఫిర్యాదులు రాకుండా పక్కాగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిఘా బృందాల దృష్టిని మళ్లించేందుకు పలువురు చేసే తప్పుడు ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వాటిపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళిపై నిఘా బృందాలు అనునిత్యం 24 గంటలు నిఘా ఉంచాలని, ఈ మేరకు పూర్తి స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలకు సమకూర్చిన వాహనాలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన వీ.టీ.జీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా నిఘా బృందాల పనితీరును కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలోనూ లైవ్ ఫీడింగ్ పరిశీలన ఉంటుందన్నారు.

జిల్లా వ్యాప్తంగా 22 చెక్ పోస్ట్ ల వద్ద కూడా వీ.టీ.జీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిబంధనలకు అనుగుణంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ముఖ్యంగా తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో తగు రీతిలో పంచనామా నిర్వహించి తప్పనిసరిగా రశీదులు అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంది అనే విషయాన్ని వివరించాలని, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ గురించి తెలియజేయాలని సూచించారు. ఆయా పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన రేట్ కార్డును అనుసరిస్తూ లెక్కింపు చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి పాపయ్య, ట్రెజరీ శాఖ ఉప సంచాలకులు కె.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఎన్నికల నిర్వహణ కోసం శాసనసభ నియోజకవర్గ కేంద్రాలకు రాండమైజేషన్ ద్వారా బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూనిట్లు, వీ.వీ.ప్యాట్లను ఇటీవలే తరలించిన విషయం విదితమే. తరలింపు పూర్తయిన మీదట ఇంకనూ ఈవీఎం గోడౌన్ లో మిగిలి ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి, నిబంధనలను అనుసరిస్తూ వాటిని భద్రపరిచేలా పర్యవేక్షణ చేశారు. సీ.యూ, బీ.యూ, వివి.ప్యాట్లకు సంబంధించిన వివరాలు గురించి అధికారులను అడిగి తెలుసుకుని, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

రైతులు కోరుకుంటే కెసిఆర్‌పై పోటీకి సై - కె ఎ పాల్

కామారెడ్డి, అక్టోబర్ 26: కామారెడ్డి నియోజకవర్గంలోని రైతులు కోరుకుంటే తాను కెసిఆర్ పై పోటీ చేస్తానని ప్రజాశాంతి పార్టీ అధినేత కె ఎ పాల్ ప్రకటించారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో మాస్టర్ ప్లాన్ బాధిత రైతులను కలిశారు. భవిష్యత్తు కార్యచరణపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, 72 గంటలలో కేసీఆర్ మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల సత్తా చూపిస్తారంటూ హెచ్చరించారు.

ఎమ్మెల్యేగా బాజిరెడ్డిని గెలిపించాలి- రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 26: రూరల్ ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి కోరారు. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గ బీఆర్ ఎస్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం గురువారం బోర్గపి మొట్టాడి రెడ్డి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా రెడ్డిల నుద్దేశించి సురేష్ రెడ్డి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో త్యాగం చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, తెలంగాణ కోసం ఎనలేని సేవలందిస్తున్న వ్యక్తి ఆయనేనని, రాబోయే ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలన్నారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉన్నా.. కూడా అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి బాజిరెడ్డి అన్నారు. తెలంగాణ ఇస్తే కరెంటు ఉండదు.. రైతులు కష్టాల పాలవుతారని ఎంతో మంది అనుకున్నా.. తెలంగాణ సాధించుకున్న కేసీఆర్ 24 గంటల విద్యుత్తు, రైతులకు రుణమాఫీ, షాదీ ముభారక్ లాంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని, అభివృద్ధిని చూసే బాజిరెడ్డికి మళ్ళీ పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక్కసారి బీఆర్ఎస్ మేనిఫెస్టో చూడండన్నారు. అనంతరం గోదావరి గట్టుంది పాట పై వివరించారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజక వర్గ ఎన్నికల ఇంఛార్జి వీజీ గౌడ్, నుడా

ఎత్తిపోతలతో సాగునీరు అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

- మళ్ళీ ఒకసారి బిఆర్ఎస్‌కు అధికారం ఇవ్వండి

-బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో, మల్కపేట రిజర్వాయర్ తో మెట్ట ప్రాంతమైన కోనరావుపేట మండలానికి త్రాగునీరు, సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, బావుసాయిపేట, గోవిందరావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, కమ్మరిపేట తండా, జై సేవాలాల్ బుక్యా రెడ్డి తండా, మరిమడ్ల, అజ్మీరా తండా, కొండాపూర్ గ్రామాల్లో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవరెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతిలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత రెండు పర్యాయల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్ళీ ఒకసారి కారు గుర్తుకు ఓటేసి, బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ క్రమంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో గ్రామస్తులనుద్దేశించి చల్మెడ మాట్లాడారు. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా, అన్ని సమస్యలు తెలిసిన వాడిగా ముందుకు వస్తున్నానని, ఈ ప్రాంతంలోని సమస్యలపై తనకు సంపూర్ణ అవగహన ఉందని, గతంలో కురిసిన వర్షాలతో మూలవాగుపై ఉన్న నాలుగు లో-లెవెల్ వంతెనలు కూలిపోతే మంత్రి కేటీఆర్ తో మాట్లాడి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేష్ బాబు చొరవతో హై-లెవల్ వంతెనల నిర్మాణానికి రూ.52కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, మళ్ళీ ఒకసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే గెలిచిన మూడేండ్ల లోపు కోనరావుపేట మండలంలో పెండింగ్ లో ఉన్న కుల సంఘాల భవనాలు, మహిళ సంఘం భవనాలతో పాటు మిగిలి ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గోవిందరావుపేట తండాలోని చెరువులో 35 ఎకరాల భూమిని కోల్పోయిన నిర్వహితులకు నష్టపరిహారం ఇప్పించడం, మిగిలి ఉన్న పోడు భూముల పట్టాలు ఇప్పించడం, తండాల్లో నెలకొని ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చాలా గ్రామాల్లో బీడీ కార్మికులకు పెన్షన్ సమస్య, డబుల్ బెడు రూమ్ ఇండ్ల సమస్యలు ఉన్నట్లు తెలిసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గృహలక్ష్మీ పథకంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రజలందరికి బంగారు భవిష్యత్ కావాలన్న, మన బ్రతుకులు మారాలన్న మళ్ళీ ఒకసారి

బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి మాట్లాడుతూ అప్పటి సమైక్యాంధ్ర పాలనలో మన బ్రతుకులు ఎట్లా ఉండే, రాష్ట్రం సాధించుకున్న తొమ్మిదన్నరేళ్ళలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎట్లా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచన చేయాలని సూచిం చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, పల్లె ప్రగతి కార్యక్రమంతో పల్లెల రూపురేఖలు మారాయని, మళ్ళీ ఒకసారి కారు గుర్తుకు ఓటేసి, బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, బ్రతుకులు బాగుంటాయని స్పష్టం చేశారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడకు మహిళలు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు డప్పుచప్పుళ్లు, ఒగ్గు డోలు కళాకారుల ఆటపాటలు, టపాసుల మోతల మధ్య ఘన స్వాగతం పలకగా, ఆయా గ్రామాల్లో ఉన్న ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, చాకలి ఐలమ్మ, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు చల్మెడ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభం

ఆయా గ్రామాల్లో పర్యటనకు వెళ్లిన చల్మెడ, జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డితో కలిసి శ్రీ రాముల పల్లె, మామిడిపల్లి, వట్టిమల్ల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

పార్టీలో చేరిన యువకులు

కోనరావుపేట మండలంలోని ఆయా గ్రామాల పర్యటనకు వెళ్లిన చల్మెడ సమక్షంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన 20మంది యువకులు, బావుసాయిపేటకు చెందిన 20మంది యువకులు, గొల్లవల్లికి చెందిన 20మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జెడ్పీ చైర్పర్సన్ అరుణ, చల్మెడ లక్ష్మీనరసింహారావులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, ఫాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు జీవన్ గౌడ్, పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చీటీ సంధ్య, బి ఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ ఇ సూ బ్, షేక్ రహీం, ఆయా గ్రామాల నర్పంచ్లు, ఎంపిటిసిలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

50 సార్లు రక్తదానం చేసిన రొమాల ప్రవీణ్

-అభినందించిన డీఎస్పీ నాగేంద్రచారీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్పీ, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రోమాల ప్రవీణ్ కుమార్ పాల్గొని, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 50 సార్లు రక్తదానం చేసి ఎన్నో ప్రాణాలు కాపాడిన రోమాల ప్రవీణ్ కుమార్ ను డిఎస్పి నాగేంద్ర చారి, రూరల్ సీఐ కృష్ణకుమార్, ఎస్సై మారుతిలు అభినందించారు.

బాస్మతిలో కల్తీ అరికట్టడంపై అవగాహన-

హైదరాబాద్‌లో 'బాస్మతి రైస్ నో కాంప్రమైజ్' కాన్ క్లేవ్ 2023

హైదరాబాద్, అక్టోబర్ 26: బాస్మతి రైస్ లో కల్తీని అరికట్టడమే లక్ష్యంగా ఇండియా గేట్ కేఆర్‌బిఎల్ బాస్మతి రైస్ (ఇండియా గేట్), ఈట్ రైట్ తో కలిసి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో 'బాస్మతి రైస్ నో కాంప్రమైజ్' కాన్ క్లేవ్ 2023 నిర్వహించారు. నెలరోజుల పాటు సాగిన రోడ్ షో అనంతరం, దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్య ప్రభుత్వ అధికారులు ఆహార భద్రతాధికారులతో ఈ కాన్ క్లేవ్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కేఆర్‌బిఎల్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ మిట్టల్ మాట్లాడుతూ-"భారతీయ బాస్మతి బియ్యం గొప్ప వారసత్వం-ప్రాచీన ప్రతిమను రక్షించడానికి .. బాస్మతికి ఎఫ్ ఎస్.ఎస్.ఏ.ఐ ప్రమాణాలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తోంది. నిజానికి ఇది ఒక విశేషమైన అడుగు. నాణ్యతా ప్రమాణాల స్థిరమైన క్షీణతను చూస్తున్నాం. త్వరితగతిన లాభాలు పొందేందుకు కల్తీకి పాల్పడుతున్న వారిని కూడా చూస్తున్నాం. ఈ ధోరణిని కొనసాగించడానికి అనుమతించలేం. ఎఫ్ ఎస్.ఎస్.ఏఐ నిబంధనలను ప్రవేశపెట్టడం సరైన సమయంలో సరైన చర్య. బాసుమతి విలువ గొలుసుతో పాటుగా వాటాదారులకు అవగాహన కల్పించడం, సాగు నుండి పంట అనంతర నిర్వహణ, మిల్లింగ్, ప్రాసెసింగ్ ఉ మార్కెటింగ్ వరకు వివిధ స్థాయిల్లోని ప్రభుత్వ సంస్థల ద్వారా అమలు చేయాల్సిన కఠినమైన నిబంధనలను ప్రవేశపెట్టాలి. ఈ కొత్త ప్రమాణాల విజయాన్ని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఈ సందర్భంగా ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ సీఈవో రావు మాట్లాడుతూ, "స్టేక్‌హోల్డర్లు దీనిని గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లాలని నేను కోరుకుంటున్నాను. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, ఇతర ప్రాంతాలలో కాకుండా ఉపవిభాగ స్థాయిలో కూడా చేస్తున్నాం కాబట్టి మనం రాజధాని నగరాలకు మాత్రమే పరిమితం కాకూడదు" అని అన్నారు.

విధినిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, కరీంనగర్, మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై, పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అందరితో పాటుగా రక్తదానం చేశారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో గత మూడు రోజుల నుండి ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసులు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజ రక్షణ వీరులు నిరంతర ధీరులు ప్రాణాలను కూడా లెక్కచేయని విధి నిర్వహణ రక్షకులు, ప్రకృతి విలయతాండవం చేస్తే అభయమిచ్చి కాపాడే ఆప్తులు నిద్రించే సమాజానికి నిద్రపోని కాపలాగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు, రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంతోమంది తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవీరుల స్మరకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని యువకులు, బీఎస్ ఎఫ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. సిరిసిల్ల,కరీంనగర్,మంచిర్యాల జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీ వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చాలా చక్కగా సహకరించారు అన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసేందుకు పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వచ్చి త్సాహంగా పాల్గొనడం అభినందించ దగ్గ విషయం అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సిఐలు ఉపేందర్, సధన్ కుమార్, శశిధర్ రెడ్డి, కరుణాకర్, కృష్ణకుమార్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, బీఎసెఫ్ సిబ్బంది, యువకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గుడ్ల రవి, వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, కరీంనగర్ అధ్యక్షులు కేశవరెడ్డి, మంచిర్యాల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ డివిజన్ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కేంద్రాలలో ఐకెపి ధాన్యం కొలుగోలు కేంద్రాలను సొసైటీ కేంద్రాలను వెంటనే అధికారులు ప్రారంభించాలని రైతులు పండించిన ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను కోసి సంబంధిత కేంద్రాలకు వడ్లు తీసుకొచ్చి ఆరబెడుతున్నారని పంట పోలాలను కోసి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం సిగ్గుచేటనీ అన్నారు అధికారులందరూ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉంటూ రైతులను మర్చిపోతున్నారని సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు చేసేదేమీ లేక దళారులకు తక్కువ ధరలు వడ్లను అమ్ముకొని నష్టపోతున్నారని ప్రభుత్వ మద్దతు ధర కంటే దళారులు తక్కువ రేటుకు వడ్లు కొనడం వల్ల ఆరుకాలం పండించిన పంటకు మద్దతు ధర లేకపోవడంతో రైతుల నష్టపోతున్నారని దళారులు ఒక క్వింటాలకు 1700 నుంచి 1800 వరకు కొంటున్నారని అదే ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర రెండు వేలపైనా ఉంటుందని అన్నారు వెంటనే రైతు నష్టపోకుండా కొనుగోలు కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు గతంలో కూడా సకాలంలో రైతు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు పండించిన పంట వానకు తడుస్తూ ఎందుకు ఎండుతూ రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోతే రైతులందరికీ కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాల్లారపు ప్రశాంత్ అశోక్ వేణు తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డ్ లో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ఇంటింటి ప్రచారం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26:(నేటినిజం ప్రతినిధి): గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి వేములవాడ పట్టణంలోని 9వ వార్డ్ (సుభాష్ నగర్), బద్దీ పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బోయినిపల్లి వినోద్ కుమార్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, బి.ఆర్.ఎస్ పార్టీ తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందంటూ సూచించారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా వార్డులోకి వెళ్లిన చల్మెడ ముందుగా బద్దీ పోచమ్మ అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభించగా, వార్డ్ లోని మహిళలు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి మంగళహారతులతో, నుదుట తిలకం దిద్ది ఆశీర్వదించి ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్లు, టపాసుల మోతాల మధ్య అతిథులకు అదిరిపోయే స్వాగతం లభించింది. ఇదిలా ఉండగా ప్రచారానికి వెళ్లిన వినోద్ కుమార్, చల్మెడ సమక్షంలో వేములవాడ పట్టణంలోని విశాల షాపింగ్ మాల్ అధినేత వేముల శ్రీనివాస్ తో పాటు త్రిశూల్ స్టీల్, ఫర్నీచర్‌డఎలక్ట్రానిక్స్ అధినేత జవ్వాజి సుమన్ బి.ఆర్.ఎస్ పార్టీలో చేరాడు. పార్టీలో చేరిన వారికి వినోద్ కుమార్, చల్మెడలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజుల అధ్యక్షతన స్థానిక పద్మశాలి సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులనుద్దేశించి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు మాట్లాడారు. గతంలో త్రాగునీరు కు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్న పట్టణ ప్రజలకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో, ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో మిషన్ భగీరథ పథకంతో ఇంటింటి కి స్వచ్ఛమైన త్రాగునీరు అందించిందని, రాష్ట్రంలోని మహిళల కొరకు న్యూట్రిషన్ కిట్, మాత శిశు సంరక్షణ కేంద్రాలు, కేసీఆర్ కిట్ వంటి ఎన్నో గొప్ప పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ ది అని, రాబోయే రోజుల్లోను సౌభాగ్య లక్ష్మి పేరుతో మరో గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని, అలాంటి ప్రభుత్వాన్ని మళ్ళీ ఒక్కసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే వేములవాడ దేవాలయంతో పాటు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మీ పథకం అమలు చేస్తామని, పట్టణంలో చిన్నారుల సౌకర్యార్థం పార్క్ తో పాటు క్రీడాకారుల కొరకు స్టేడియం నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణ రాష్ట్రం ఎవరో ఇచ్చింది కాదని, కోట్లాడి సాదించుకున్నామని, అలాంటి రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందిందని, కొత్తగా ఏర్పడిన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, బంగారు తెలంగాణగా మారాలన్నా, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు బింగి మహేష్, మారం లు) కోసం టర్మ్ ఇన్సూరెన్స్‌ను కొనుగోలు చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎన్నారైలు తమ కుటుంబాలకు మెరుగైన జీవితాన్ని అందించడానికి తరచుగా తమ స్వదేశాన్ని విడిచిపెడతారు. భారతదేశం నుండి ఒక టర్మ్ ప్లాన్‌లో పెట్టుబడి పెట్టడం వలన ఎన్నారై లు వారి ఆర్థిక నష్టాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. భారతదేశం నుండి టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడాన్ని సాధారణ పద్ధతిగా పరిగణించాలని గార్గ్ ఎన్నారైలకు సలహా ఇచ్చారు. భారతదేశంలోని టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలు సాధారణంగా మరింత సమగ్రమైన కవరేజీని అందిస్తాయి మరియు ఇతర దేశాలలో అందుబాటులో ఉన్న పాలసీలతో పోలిస్తే చాలా తక్కువ ధరకే లభిస్తాయి. భారతదేశం నుండి టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేసే ఎన్నారై లకు ఇప్పుడు అదనపు ప్రయోజనం ఉంది: వారు తమ ఎన్నారై టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై 18% ఊ రీఫండ్‌కు అర్హులు. ఎన్నారై లు భారతదేశం నుండి కొనుగోలు చేయాలనే మరో కారణం ఏమిటంటే విస్తృత శ్రేణి ఎంపికల లభ్యత. భారతీయ బీమా కంపెనీలు వివిధ అవసరాలు మరియు బడ్జెట్‌లకు అనుగుణంగా అనేక రకాల పాలసీలను అందిస్తాయి. ఎన్నారై లు తమ వ్యక్తిగత పరిస్థితులకు బాగా సరిపోయే పాలసీని ఎంచుకోవచ్చు . మొత్తంమీద, భారతదేశం నుండి బీమాను కొనుగోలు చేయడం వలన ఎన్నారై లకు పోటీ ధరలో అవసరమైన ఆర్థిక రక్షణను అందించవచ్చు. ఇప్పుడు ఎక్కడి నుండైనా ఆన్‌లైన్‌లో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేయడం సాధ్యమవుతుంది. అందువల్ల, ఎన్నారైలు తమ తదుపరి భారత పర్యటన వరకు ఈ ముఖ్యమైన నిర్ణయాన్ని తీసుకోవడానికి వేచి చూడనవసరం లేదు.

టర్మ్ ఇన్సూరెన్స్: ఎన్నారైల ఆర్థిక వ్యూహం కోసం ఒక తెలివైన ఎంపిక

హైదరాబాద్, అక్టోబర్ 26(నేటినిజం ప్రతినిధి) ఎన్నారై ల ఆర్థిక వ్యూహం కోసం ఒక తెలివైన ఎంపిక జీవితం యొక్క స్వాభావిక అనూహ్యత కారణంగా, సరైన ఆర్థిక ప్రణాళిక లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు. కరోనావైరస్ మహమ్మారి నేర్పిన పాఠం , ఆర్థిక ప్రణాళిక రంగంలో భీమా పోషించే కీలక పాత్రను నొక్కి చెబుతుంది. గందరగోళ సమయాల్లో, సమగ్ర టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ బలమైన ఆర్థిక భద్రతా వలయంగా కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్షణను అందించడమే కాకుండా మనశ్శాంతిని కూడా అందిస్తుంది, ఊహించని సంఘటనల యొక్క సంభావ్య వినాశకరమైన ఆర్థిక పరిణామాల నుండి ప్రియమైనవారు రక్షించబడతారని నిర్ధారిస్తుంది. పాలసీ బజార్ డాట్ కామ్ లో టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్, నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్నారై

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.

కవిసంధ్య
కవిసంధ్య
సాహితీ సాంస్కృతిక సంస్థ, యానాం
నిర్వహణలో
శిఖామణి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం-2023
కవి సంధ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం
శిఖామణి సమగ్ర సాహిత్యం - పరిశోధన
సంపుటం - 7 ఆవిష్కరణ
కవిసంధ్య-44 గద్దర్ స్మారక సంచిక ఆవిష్కరణ
29,అక్టోబర్ 2023,
ఆదివారం, సా.5.30 గంటలకు,
ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రాంగణం
పౌర గ్రంథాలయం, ద్వారకా నగర్, విశాఖపట్నం.
దాట్ల దేవదానం రాజు
అధ్యక్షులు, పురస్కార కమిటీ
9440105987
డా. శిఖామణి
అధ్యక్షులు, కవి సంధ్య
9848202526
ప్రస్తావన:
కళై మామణి
దాట్ల దేవదానం రాజు
ప్రముఖ కవి,రచయిత, అవార్డు కమిటీ అధ్యక్షులు
డా.విజయ్ భాస్కర్ సాహిత్యపరిచయం:
శ్రీ అట్టాడ అప్పలనాయుడు
ప్రముఖ రచయిత , విమర్శకులు
డా. సుంకర గోపాల్ కవిత్వ పరిచయం:
శ్రీ పాయల మురళీ కృష్ణ, ప్రముఖ కవి, విమర్శ కులు
ఆత్మీయఅతిథులు
శ్రీ మధునా పంతుల సత్యనారాయణ మూర్తి
ఆంధ్రీ కుటీరం, పల్లిపాలెం
డా వరుగు భాస్కర్ రెడ్డి ప్రిన్సిపాల్,
డా. ఎస్. ఆర్. కె. ప్రభుత్వడిగ్రీ కళాశాల, యానాం
డా. గూటం స్వామి, ప్రముఖ కవి, రచయిత వ్యాఖ్యాత
శ్రీ ముమ్మిడి చిన్నారి ప్రముఖ చిత్రకారుడు, కవి
అవార్డు గ్రహీతల స్పందన
డా. దీర్వాశి విజయ్ భాస్కర్
డా. సుంకర గోపాల్
సభా కార్యక్రమం: సా.5.30 ని. లకు
సభాధ్యక్షులు
ఆచార్య బేతవోలు రామబ్రహ్మం
ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత
భాషా సమ్మాన్ పురస్కార గ్రహీత
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త
శ్రీ మల్లాడి కృష్ణా రావు
పూర్వ మంత్రి,
ఢిల్లీ లో పుదు చ్చేరి ప్రభుత్వ ప